



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 153 | ఆదివారం 13 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 153 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 13 SUNDAY JUIY 2025 PAGES : 8 Rs :2-00


## విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు: సీజేఐ గవాయ్



న్యూఢిల్లీ : హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ సుజయ్ పాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో న్యాయరంగంలోకి ప్రవేశిస్తున్న యువ న్యాయవాదులకు మరియు విద్యార్థులకు కీలక సలహాలు ఇచ్చారు. విదేశీ డిగ్రీల కోసం అప్పులు చేయవద్దని న్యాయ విద్యార్థులను మరియు వారి కుటుంబాలను ఆయన హెచ్చరించారు, భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని నొక్కి చెప్పారు. విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ అని, ఒకరి ప్రతిభ వారి పని ద్వారా నిరూపించుకోవాలని ఆయన అన్నారు. విదేశీ డిగ్రీల కోసం కుటుంబాలపై అప్పుల భారం మోపవద్దని ఆయన సూచించారు. న్యాయ వృత్తిలో అంకితభావం మరియు ప్రజాసేవ యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు.ఇక, నేడు న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో హైలైట్ చేశారు, భారతదేశం వివిధ న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటుందని, న్యాయవాదులు మరియు న్యాయసేవలో ఉన్నవారు అందరి మాటలను జాగ్రత్తగా వినడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో కృత్రిమ మేధస్సు (ఏఐ)ని ఉపయోగించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, దీనిని సరిగ్గా ఉపయోగించుకుంటే తీర్పులను వేగంగా అందించడంలో సహాయపడుతుందని సీజేఐ తెలిపారు.

## గుడివాడలో టెన్షన్.. టెన్షన్ - కొడాలి నాని ఫ్లెక్సీ కలకలం..!



గుడివాడ: మరోసారి రాజకీయ టెన్షన్ కనిపిస్తోంది. నియోజకవర్గ పరిధిలో టీడీపీ, వైసీపీ రెండు పార్టీలు ఒకే సమయంలో పోటా పోటీ కార్యక్రమాలు ఏర్పాటు చేసాయి. టీడీపీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వ హిస్తున్న తొలి అడుగులో భాగంగా సమావేశం ఏర్పాటు చేసింది. ఈ రోజునే వైసీపీ సైతం బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ సమావేశ నిర్వహణకు సిద్దమైంది. కాగా, నగరంలో కొడాలి నాని పైన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదాస్పదంగా మారుతోంది. దీంతో.. ఈ రెండు పార్టీల సమావేశాల వేళ పోలీసు యంత్రాంగం అప్రమత్తం అయింది.కృష్ణా జిల్లా గుడివాడలో వైసీపీ, కూటమి పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. టీడీపీ నేతలు ఈ రోజు నాగవరప్పాడులో ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్ణయించారు. ఇందు కోసం నియోజకవర్గ ఎమ్మెల్యే రాము మద్దతు దారులు భారీగా ఏర్పాట్లు చేసారు. అదే సమయంలో కే కన్వెన్షన్ లో వైసీపీ నేతలు బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ పేరుతో మరో కార్యక్రమం ఏర్పాటు చేసారు. అయితే, వైసీపీ నేతలు వెళ్లే మార్గంలో ఏర్పాటు చేసిన ఒక ఫ్లెక్సీ ఇప్పుడు వివాదాస్పదంగా మారింది.అందులో కుప్పంలో టీడీపీ గెలిస్తే తాను చంద్రబాబు బూట్లు తుడుస్తానని నాడు కొడాలి నాని చేసిన సవాల్ నిలబెట్టుకోవాలనే డిమాండ్ తో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పైన వైసీపీ నేతలు ఆగ్రహం తో ఉన్నారు. రెండు పార్టీల శ్రేణులు ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. కాగా, మాజీ మంత్రి కొడాలి నాని అనారోగ్య కారణాలతో హైదరాబాద్ కు వెళ్లిపోయారు. పేర్ని నాని ఈ సమావేశానికి హాజరు కానున్నారు. ఇక.. గతంలో చోటు చేసుకున్న పరిణామాలతో గుడివాడలో ఈ రెండు పార్టీల సమావేశాల వేళ ఎలాంటి ఉద్రిక్తతలకు అవకాశం లేకుండా పోలీసులు పెద్ద సంఖ్య లో మోహరించారు. ఇప్పటికే రెండు పార్టీల శ్రేణులు నినాదాలతో హోరెత్తిస్తున్నారు. రెండు పార్టీల సమావేశాలు పూర్తయ్యే వరకు బందోబస్తు కొనసాగించనున్నారు.

## ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన




అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు.జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్ కు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

## అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు: షర్మిల

**వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల సమస్యలపై షర్మిల ఆందోళన**

**సీఓఏ అధికారులను కలిశానని షర్మిల వెల్లడి**

**సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీ వెళతామని స్పష్టీకరణ**



అమరావతి:ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) అధికారులతో భేటీ అయిన షర్మిల, విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆమె ఎక్స్ లో స్పందించారు."కడప వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీఓఏ అధికారులను విజయవాడలో కలవడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో సీఓఏ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం లేదు. వందలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. సీఓఏ అనుమతులు లేకుండా లైసెన్సులు రావడం లేదు. విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విద్యార్థుల కష్టాలు నేను ప్రత్యక్షంగా చూశా. ఆనాడు అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు. ఈ తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది. రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీఓఏ అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాం. ఢిల్లీ స్థాయిలో సీఓఏను కలుస్తాం అని హెచ్చరించాం. ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వైఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీకి వెళతామని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

## కూటమి ప్రభుత్వంపై బొత్సా కీలక వ్యాఖ్యలు..!



అమరావతి: శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్సా సత్యానారయణ కీలక వ్యాఖ్యలు చేసారు. కూటమి ప్రభు త్వాన్ని టార్గెట్ చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రంలో అన్ని రంగాలు అస్తవ్యస్తం అయ్యాయని ఆరోపించారు. అరాచక పాలన సాగుతోందని మండిపడ్డారు. రైతులను అత్యంత అసభ్యకరంగా, హేళన చేస్తూ దండుపాళ్యం బ్యాచ్ అంటూ మాట్లాడడంపై బొత్స తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం చేస్తున్న అరాచకం పైన తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని బొత్సా వెల్లడించారు.మాజీ మంత్రి బొత్సా కూటమి ప్రభుత్వం పైన కీలక వ్యాఖ్యలు చేసారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల కోసం మాజీ సీఎం జగన్ పరామర్శకు వెళ్తే అప్పుడు రైతుల తరపున ఢిల్లీకి వెళ్లాలన్న విషయం చంద్రబాబుకు వారి మంత్రులకు తెలిసిందన్నారు. అదే విధంగా జగన్ మిర్చియార్డుకు వెళ్లిన తర్వాత మరలా ఢిల్లీకి వెళ్లారన్నారు. మద్దతు ధర ఇస్తాం... రూ.11 వేలకు టన్ను కొంటామ ని ప్రకటించి... ఒక కిలో కూడా కొనుగోలు చేయలేదని చెప్పారు. కోకో, ఆక్వా ఇలా అన్ని రకాల పంటలకు ధర లేదని బొత్సా మండిపడ్డారు. మంత్రులు ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని కేబినెట్ లో ముఖ్యమంత్రే మాట్లాడుతున్నారన్న వార్తలు పత్రికల్లో చూస్తున్నామన్నారు. మేం స్పష్టంగా చెబుతున్నాం.ఇసుక, మట్టి, మద్యం దోపిడీ, ఖాళీ జాగా కనిపిస్తే కబ్జాలకు తెరతీస్తున్నారని ఫైర్ అయ్యారు. కేవ లం ఏడాది కాలంలోనే ఇదంతా జరుగుతోందని చెప్పుకొచ్చారు. కూటమి నేతల మాయమాటలు విని ప్రజలు మోసపోయారని బొత్సా పేర్కొన్నారు. అభివృద్ధిలో కాదు డ్రగ్స్ లో వైజాగ్ అంతర్జా తీయ నగరంగా మార్చేసారని బొత్సా ఘాటు వ్యాఖ్యలు చేసారు. తాము అధికారంలోకి వస్తే గంజా యి పై ఉక్కుపాదం, తీవ్ర చర్యలు అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పారని.. ఇప్పుడు గంజాయికి తోడు గతంలో కనీవినీ ఎరగని విధంగా విశాఖపట్నంలో ఇప్పుడు డ్రగ్స్ సంస్కృతి కూడా ప్రవేశం చిందని పేర్కొన్నారు. విశాఖ భూముల వ్యవహారంపై వేసిన సిట్ రిపోర్టును బయట పెట్టమని తాను గతంలో కూడా లేఖ రాశానని గుర్తు చేసారు. ఏడాదిగా రాష్ట్రంలో పాలన సాగడం లేదని చెప్పిన బొత్సా.. కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 23మంది మావోయిస్టులు లొంగుబాటు



చర్ల: ఛత్తీస్‌గఢ్‌లో వరుస లొం గు బాట్లతో మావోయిస్టు పార్టీకి భారీ ఎదు రు దెబ్బ తగులు తోంది. సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట శనివారం 23 మంది మావో యిస్టులు లొంగిపో యారు.శుక్రవారం నారాయణపూర్ జిల్లాలో ఎస్పీ రాబిన్‌సన్ ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసిందే. సుక్మా జిల్లాలో లొంగిపోయిన 23 మందిపై రూ.1.18 కోట్ల రివార్డ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. లొంగిపోయిన వారిలో 9మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు.లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం గృహాలను నిర్మిస్తుందని ఆ రాష్ట్ర హోంమంత్రి విజయ శర్మ ప్రకటించారు. నక్సలిజం.. చాలామందిని వారి కుటుంబాలకు దూరం చేయడమే కాకుండా తండ్రి అయ్యే ఆనందం కూడా కోల్పోయేలా చేస్తుందని హోంమంత్రి ఆక్షేపించారు. ఉద్యమంలో ఉండి స్టెరిలైజేషన్ చేయించుకున్న వారు జనజీవన స్రవంతిలోకి వస్తే.. ఐవీఎఫ్ ద్వారా తల్లిదండ్రులు అయ్యే అవకాశం కల్పిస్తామన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉంటున్న యువతి, యువకులకు అవసరమైతే సామూహిక వివాహాలు జరిపిస్తామని మంత్రి వెల్లడించారు. సుక్మా జిల్లా మాజీ కలెక్టర్ అలెక్స్ పాల్ మీనన్‌ను కిడ్నాప్ చేసిన ఘటనలో కీలక పాత్ర వహించిన మావోయిస్టు నేత లోకేష్ కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు.

## విమాన ప్రమాదంపై అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**



ముంబయి: అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని, తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచించారు."ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దాం. ఈ కేసులో ఎన్నో టెక్నికల్ అంశాలు ఇమిడి ఉన్నాయి. అందుకే ఈ నివేదికపై ఇప్పుడే మాట్లాడటం తొందరపాటు అవుతుంది" అని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడారు.కాగా.. ఏఏఐబీ 15 పేజీలతో తాజాగా ప్రాథమిక నివేదికను సమర్పించింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ తెలిపింది. తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చారని వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు నివేదికలో తెలిపింది. ప్రమాదానికి ముందు విమానం కేవలం 32 సెకన్ల పాటు గాల్లో ఉన్నట్లు వెల్లడించింది. రన్‌వేకు కేవలం 0.9 నాటికల్ మైళ్ల దూరంలోని ఓ హాస్టల్ భవంతిపై విమానం కూలిపోయిం దని నివేదిక వివరించింది. జూన్ 12న ఎయిరిండియా విమానం కుప్పకూలిన ఘటనలో ఫ్లైట్‌లో ఉన్న 240 మంది ప్యాసింజర్లతో పాటు ఇతరులు ప్రాణాలు కోల్పోయారు.

# రోటరీ క్లబ్ 69వ నూతన కార్యవర్గం

## అధ్యక్షునిగా వేజండ్ల ప్రమాణ స్వీకారం




రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 12 : రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షునిగా వేజండ్ల శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం రాత్రి స్థానిక రోటరీ కళ్యాణమండపం నందు జరిగిన 2025 – 2026 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. కార్యదర్శిగా కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారిగా కొత్త సుబ్బారావులను డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్. వి రాంప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ సభ్యులకు మాజీ రోటరీ సభ్యులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిస్టిక్ గవర్నర్ రాంప్రసాద్ మాట్లాడుతూ రోటరీ సేవలను మరింత విస్తృతం చేయాలని, రోటరీలో మహిళా సభ్యులను భాగస్వామ్యం చేయాలని కోరారు. అనంతరం అసిస్టెంట్ గవర్నర్ పి రాఘవయ్య మాట్లాడుతూ సమాజ సేవలో రోటరీ ఉన్నతమైన పాత్రను పోషిస్తుందని తెలిపారు. నూతన సభ్యుడిగా చేరిన పి కుమార్ ను రోటరీలోకి ఆహ్వానిస్తూ ప్రమాణం చేయించారు. అనంతరం నూతన అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ సేవలను రోటరీ సభ్యుల యొక్క సహాయ సహకారాలతో మరింత విస్తృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమంలో రోటరీ నూతన కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్ సౌజన్యంతో ప్రాథమిక పాఠశాలలకు కూలింగ్ వాటర్ క్యాన్లను, సేవా సంస్థకు 10 సీలింగ్ ఫ్యాన్లు, వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న బాపట్ల ఏరియా వైద్యశాల సూపర్నెంట్ సిద్ధార్థను, వివేకానంద కాలనీ అర్బన్ హెల్త్ డెవలప్మెంట్ డాక్టర్ ఎన్ త్రివేణి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ కమిటీ సభ్యులుగా,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లగా ఇ. హరిబాబు, జేవి కృష్ణారావు, కొల్లా శ్రీనివాసరావు, ఎస్ రమేష్ బాబు, బుర్లే రామ సుబ్బారావు, ఎం సుధీర్ కుమార్, శివన్నారాయణ, టి కృష్ణమూర్తి, షేక్ మస్తాన్ వల్లి, సిహెచ్ వెంకటేశ్వరరావు, టి మల్లికార్జున్ రావు, పి సుబ్బారావు, బి శివరామకృష్ణ లను ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఉపేంద్ర గుప్తా, జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాశరావు, కాపు సేవా సంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, రోటరీ కుటుంబ సభ్యులు, పాఠశాలలోని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# రైతు పండించిన పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది: జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి

- కొత్తగా 18 పొగాకు కొనుగోలు కేంద్రాలు....రోజుకు 600 టన్నుల టార్గెట్
- జోరుగా కొనసాగనున్న పొగాకు కొనుగోలు..
- పండుగుల్ల ఆకు కేజీకి రూ. 30–40 ధర నిర్ణయించే అవకాశాలు



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 12: బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోళ్లను మరింత వేగవంతం చేసేందుకు బాపట్ల జిల్లా యంత్రాంగం పలు కీలక చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "రైతులు ఎలాంటి నిరాశకు లోనవ్వవద్దని, ప్రభుత్వం రైతు పక్షంలో నిలిచి ప్రతి రైతు పండించిన పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని " స్పష్టం చేశారు. రైతులు అపోహలకు లోనవకూడదని, సరైన సమాచారం కోసం మండల, జిల్లా స్థాయి అధికారులను సంప్రదించాలని సూచించారు.

**కొత్తగా 18 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..**

ఇప్పటివరకు జిల్లాలో ఆరు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండగా జూలై 14న మరో మూడు కొనుగోలు కేంద్రాలు చిన్నగంజాం, మార్టూరు, అడుసువల్లిలో జూలై 16న సంతమాగులూరు, తమ్మవరం లో మొత్తం ఐదు నూతన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు. వచ్చే వారంలోనే మరో ఏడు కేంద్రాలను ప్రారంభించుటకు అధికారులు సన్నహాలు సిద్ధం చేశారు. మొత్తం 18కేంద్రాలు అందుబాటులోకి వస్తే రోజుకు సగటున 600 టన్నుల పొగాకు కొనుగోలు లక్ష్యంగా అధికారులు పొగాకును కొనుగోలు చేయనున్నారు . రైతులకు షెడ్యూల్ వివరాలు నెల ముందుగానే ఫోన్ మెసేజ్ ద్వారా చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో స్టాక్ నిల్వ సమస్యలు తలెత్తకుండా తగిన గిడ్డంగుల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో 24 గంటల భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు రెవిన్యూ మరియు పోలీస్ పర్యవేక్షణ తప్పనిసరి అని కలెక్టర్ తెలిపారు. జూలై 16న ప్రైవేట్ బయర్లతో కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహిం చనున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకు స్టాక్‌కు ఆడిట్ విధానాన్ని అమలు చేయనున్నారు. రైతుల వద్ద నుండి ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేసి ప్రభుత్వానికి విక్రయిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని, అలాంటి చర్యలకు పాల్పడే అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటమురళి హెచ్చరించారు. పండుగుల్ల ఆకు కొనుగోలుపై అధికారులు త్వరలోనే ప్రత్యేక నిర్ణయం తీసుకోనున్నారు.రైతులకు న్యాయమైన ధరల కోసం కేజీకి రూ.30 నుంచి రూ. 40 వరకు నిర్ణయించే అవకాశముందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డియం కరుణశ్రీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, మార్కటింగ్ శాఖ ఏడి రమేష్, ఆర్డీవోలు గ్లోరియ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరి కృషితో ప్రారంభమైన బీటీ రోడ్ల నిర్మాణం పనులు...

- రూ.10.50 కోట్లుతో పోలూరు వయా వింజనంపాడు తిమ్మరాజుపాలెం రోడ్డు
- రూ.65 లక్షలతో బొల్లాపల్లి రహదారికి మోక్షం






రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 12: పర్చూరు నియోజకవర్గంలో బీటి రోడ్ల నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో కోట్లాది రూపాయల నిధులతో రహదారుల అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఐదేళ్లు సరైన రహదారి లేక అవస్థలు పడిన ప్రజలు, వాహనదారులు ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. శనివారం నేషనల్ హైవే 16 నుంచి బొల్లాపల్లి వరకు, పోలూరు వయా వింజనంపాడు, తిమ్మరాజుపాలెం రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. మార్టూరు మండలం బొల్లాపల్లి రోడ్డు నిర్మాణానికి రూ. 65 లక్షలు నిధులు మంజూరయ్యాయి. అలాగే పోలూరు వయ్యా వింజనంపాడు తిమ్మరాజుపాలెం రోడ్డు నిర్మాణానికి రూ.10.50 కోట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో నిధులు మంజూరయ్యాయి. గత ఐదేళ్లు అస్తవ్యస్త అద్వానపు రహదారులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే ఏలూరి అధికారుల ఆదేశించారు. దీంతో పనులు ప్రారంభించారు. బొల్లాపల్లి రోడ్డు, వింజనంపాడు నుంచి తిమ్మరాజుపాలెం రహదారులు బీటీ రోడ్లతో కళకళలాడనున్నాయి.

# పట్టణంలోని 8వ వార్డు లో వేగేశన "సుపరిపాలనలో తొలి అడుగు"...

## స్థానికులతో కలిసి వేశారు ముందడుగు



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 12 : కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో బాపట్ల పట్టణంలోని 8వ వార్డు జమేదార్ పేటలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి,పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ చింతా యేశోబు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్, వార్డు కమిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యానికి గురైన వారికి అండగా చంద్రబాబు నాయుడు సంక్షేమనిధి




రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 12 : పేదరికం లో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా తెలుగుదేశం ప్రభుత్వం నిలుస్తుందని స్థానిక శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల మండలంలో అర్హులైన 25 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం లబ్ధిదారులకు బాపట్ల మండలం గుడిపూడి గ్రామానికి చెందిన కందెపూడి రామారావు గారికి రూ.3,25,368/–, బాపట్ల మండలం ఆదర్శనగర్ కి చెందిన కొక్కిలిగడ్డ రామకృష్ణ గారికి రూ.1,56,652/–, బాపట్ల మండలం అడవిపల్లి పాలెం గ్రామానికి చెందిన చౌడిపల్లి కనకరాజు కు రూ.84928/–, గోపాపురం గ్రామానికి చెందిన కుంచెర్ల లోకానందం కు రూ.65918/–, గ్రామానికి చెందిన మామిడాల శేష మోహన్ రావు కు రూ.56779/–, కంకటపాలెం గ్రామానికి చెందిన ఆవుల వెంకటేశ్వర్లు కు రూ. 53721/–, పూండ్ల గ్రామానికి చెందిన కోట వెంకటేశ్వర్లు కు రూ.51486/–, పిన్నిపోయినవారి పాలెం గ్రామానికి చెందిన డి.చిన్న గారికి రూ.51310/– , బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన కె. కియాష్ కు రూ.45350/–, బాపట్ల మండలం అప్పికట్ల గ్రామానికి చెందిన షేక్ . ఖాసిం సాహెబ్ కు రూ.43100/–, ముత్తాయిపాలెం గ్రామానికి చెందిన కర్రీ వీర్లంకయ్య కు రూ.43020/–, కొండబొట్లవారిపాలెం గ్రామానికి చెందిన యు.పావని కి రూ. 42610/–, అడవి పల్లి పాలెం గ్రామానికి చెందిన పి.అప్పలరాజు కు రూ. 40350/, నందిరాజుతోట గ్రామానికి చెందిన బొర్ర వీర వసంతరావు గారికి రూ.40000/–, బాపట్ల మండలం అడవిపల్లి పాలెం గ్రామానికి చెందిన బండి మార్త గారికి రూ.37724/–, మరుప్రోలువారి పాలెం గ్రామానికి చెందిన మేరుగు రాజారావు కు రూ.35800/–, వెదులపల్లి గ్రామానికి చెందిన ఎం శ్రీనివాసరావు కు రూ.35880/–, నందిరాజుతోట గ్రామానికి చెందిన కాసాని శంకర్రావు కు రూ. 33070/–, మూలపాలెం గ్రామానికి చెందిన బెజ్జం సాగర్ కు, రూ.30514/–, బేతపూడి గ్రామానికి చెందిన దిండు సాయి ఆది రామారెడ్డి కు రూ.30541/, పిన్నిపోయినపాలెం గ్రామానికి చెందిన పి.కాళికాంబ కు రూ.26479/–, ఆదర్శనగర్ కి చెందిన కే. పద్మా కు రూ.26240/–, అప్పికట్ల గ్రామానికి చెందిన ఇనగంటి అమరేశ్వరి కు రూ.20524/–, అడవి పల్లెపాలెం గ్రామానికి చెందిన గుడిపల్లి చిట్టెమ్మ కు రూ.20295/–, కృపా నగరికి చెందిన జి. కుసుమ కు రూ.18163/– ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మొత్తం రూ.14,15,822/– విలువ గల చెక్కులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాలకు రాష్ట్ర విపత్తు నివారణ దళం

**కుక్కునూరు/వేలేరుపాడు,**

జిల్లా గోదావరి వరద ఉధృతి దృష్ట్యా సహాయ చర్యల నిమిత్తం రాష్ట్ర విపత్తు నివారణ దళం ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు చేరుకుంది. కుక్కునూరు మండలానికి 35 మందితో కూడిన బృందం, వేలేరుపాడు మండలానికి 35 మందితో కూడిన బృందం అత్యవసర సమయాలలో తమ సేవలందించేందుకు చేరుకున్నాయి. వరద ప్రభావిత గ్రామాలలోని ప్రజలను వరద పునరావాస కేంద్రాలకు అధికారులు తరలిస్తున్నారు. వరద సహాయ పునరావాస కేంద్రా లలో ప్రజలకు పరిశుభ్రమైన వాతా వరణంలో, రుచికరమైన భోజనం అం దించడం జరిగిందని జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి చెప్పారు. దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటుచేసిన వరద సహాయ పునరావాస కేంద్రంలోని ప్రజలకు శనివారం బోజనాలను జిల్లా పరిషత్ సీఈఓ మరియు రెవిన్యూ సిబ్బంది దగ్గరుండి వడ్డించారు. పునరావాస కేంద్రంలోని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. వరద ముంపు ప్రభావం తగ్గేవరకూ ప్రజలను పునరావాస కేంద్రాలలో ఉంచడం జరుగుతుందన్నారు. పునరావాస కేంద్రంలో ప్రజలు అధిక సంఖ్యలో ఉంటున్న కారణంగా పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ను ఇస్తున్నారు. ఎక్కడా చెత్త లేకుండా, మురుగునీరు నిల్వ లేకుండా శుభ్రం చేస్తున్నారు. కుక్కునూరు మండలంలోని ముంపు ప్రమాదం ఉన్న గ్రామాలలోని ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కుక్కునూరు మండలంలోని అన్ని శాఖల అధికారులు వరద సహాయ పునరావాస కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. గొమ్ముగూడెం నుండి 170 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. రేపాకగొమ్ము గ్రామ ప్రజలకు వరద ముంపు ప్రభావంను తెలియజేసి పునరావాస కేంద్రాలకు రావలసిందిగా జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఎం.వి. రమణ, డి.ఆర్.డి. ఏ. పీడీ ఆర్. విజయరాజు లు విజ్ఞప్తి చేసి, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# ఉపాధి కూలీల పట్ల వివక్ష చూపుతున్న ప్రభుత్వాలు నేటికీ ఉపాధి కూలీల నిధులు విడుదల చేయకపోవడం దుర్మార్గం

**ఏలూరు (జూలై 12):**
పేదలకు పిడికెడు మెతుకులు పెట్తోన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని పాలకవర్గాలు కుట్ర చేస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు. శనివారం నాడు ఏలూరు లో ఉపాధి హామీ కూలీలు, పేదలు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. పని ప్రదేశాలను పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.జీవరత్నం, పి.రామకృష్ణ, మాట్లాడుతూ ఉపాధి కూలీలకు వేతన బకాయిలు విడుదల చేయాలని కోరారు. మూడు నెలల నుంచి వేతనాల ఇవ్వకపోవడంతో కూలీలు నానా అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. వేతనాలు సక్రమంగా ఇవ్వకపోవడం వలన కూలీలు అప్పులు పాలై ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి సందర్భంలో కూడా పేదల కుటుంబాలు వేతనం లేక పోతే ఎలా బ్రతకాలని





ప్రశ్నించారు. కాబట్టి పోరాడి సాధించుకున్న ఉపాధి పథకాన్ని తిరిగి పోరాడి రక్షించుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెవిటి వాడు ముందు శంఖం ఊదినట్లుగా ఉపాధి కూలీల పట్ల వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఒక ప్రక్క వ్యవసాయ పనులు క్రమేపి తగ్గిపోతున్నాయని. రెక్కల కష్టమే ఆధారంగా జీవిస్తున్న పేదలకు వంద రోజుల ఉపాధి పనులే దిక్కౌతున్నాయయ్యానారు. పొమ్మన లేక పొగబట్టేతీరుగా ప్రభుత్వాలు పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా వంద రోజులు పనులు చూపించాలంటే కేంద్ర మోడీ ప్రభుత్వ బడ్జెట్లో 2.50 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కానీ నేడు కేంద్ర ప్రభుత్వం కేవలం 83వేల కోట్లు (30శాతం) మాత్రమే కేటాయించి, మంజూరు చేయడంలో కొర్రీలు పెడ్తోంది ఏద్దేవా చేశారు. మరోపక్క అంబానీ, అదాని లాంటి ప్రపంచ కోటీశ్వరులకు బ్యాంకుల్లో 12 లక్షల కోట్లకుపైగా అప్పులు రద్దు చేసారని మండిపడ్డారు. పేదలకు పట్టెడన్నం పెట్టే పథకానికి మొండిచేయి చూపారని విమర్శించారు. నిధులు కోత వలన కనీసం 30 రోజులకు కూడా పనులు దక్కడం లేదని ఆరోపించారు. పని చేసిన రెండు వారాల్లోపు వేతనాలు ఇవ్వాల్సి ఉన్నా 3నెలలు అవుతున్న నేటికీ వేతనలివ్వడంలేదని మండ్డిపడ్డారు. వంద రోజుల పనులకు వంద రోజులైనా వేతనాలివ్వడం లేదనీ విమరించారు. ఏ రోజు కూలీ డబ్బులతో ఆ పూట గడిచే కుటుంబాలకు వంద రోజులైనా వేతనాల్వికుంటే ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. రెక్కలతో కుటుంబాలను రోడ్డున పడేసి ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు వారి జీతాలు పెంచుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు తామా ముత్యాలమ్మ, ఎస్ మహంకాళిరావు, యు.వెంకటేష్, సత్యనారాయణ, కె దుర్గ, ఎస్ సాయి, కవిత అరుణ వాణి ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి హైమావతి ఏ శ్యామల రాణి రాజశేఖర్ మెట్లు మధు, ఉషారాణి, అనిత,గోపి, జ్యోతి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కేసులు తీర్పులు త్వరితగతిన వెలువరించాలని,అలాగే తీర్పులలో నాణ్యత లోపించ కూడదు

## న్యాయమూర్తులకు ఏపి రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి,ఉమ్మడి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ శ్రీ కె.సురేష్ రెడ్డి

**ఏలూరు(జూలై 12):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి మరియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ శ్రీ కె.సురేష్ రెడ్డి ఉమ్మడి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని న్యాయమూ ర్తులతో శనివారం జిల్లా కోర్టు ప్రాంగణము నందు జ్యూడిషల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ శ్రీ కె.సురేష్ రెడ్డి మాట్లాడుతూ న్యాయమూర్తులు కేసులను త్వరితగతిన విచారించి తీర్పులు వెలువరించాలని, ఈ క్రమంలో తీర్పులలో




నాణ్యత లోపించకూడదని అన్నారు.అలాగే సివిల్ కేసులు మరియు విచారణలో ఉన్న ఖైదీల కేసులను త్వరితగతిన తీర్పులను వెలువరించడానికి ప్రయత్నించాల్సిందిగాను, కావున ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ శ్రీ కె.సురేష్ రెడ్డి సూచి ంచారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి యస్.శ్రీదేవి ఉమ్మడి పశ్చిమగో దావరి జిల్లాలోని కోర్టులలో ఉన్న పెండింగు కేసులు వివరాలు, భవన సముదాయాల పరిస్థితు లపైన వివరించారు.ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి యస్.శ్రీదేవితో పాటు జిల్లాలోని ఇతర జిల్లా న్యాయమూర్తులు, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి


కాకినాడ జూలై 12: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పదంలో రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తుందనిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక 7 వ డివిజన్ రేచర్ల పేట నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తెలియజేస్తూ లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ దీర్ఘకాలిక ప్రణాళికలతో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళు తున్నారని, ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబటి సత్యనారాయణ చిన్న, బొచ్చా



దాసు, కొల్లు కుమారి, కోలా ఎల్లారావు, %పీూ% తాజీద్దీన్, బత్తున ఉమ, సామంతుల నాగేంద్ర ప్రసాద్, పొట్నూరి వరప్రసాద్, లాలు, టిడిపి బాబులు, దోకుబుర్ర రాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులకు సువర్ణావకాశం

- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా..
- జులై 14న ఏలూరు సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఉదయం 9.30 గంటల నుంచి..
- 39కి పైగా ప్రముఖ సంస్థల్లో 3 వేల ఉద్యోగుల కల్పనే లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహణ..




**ఏలూరు(జూలై 12) :** ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో జూలై 14న మెగా జాబ్ మేళా నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గారి కార్యాలయం శనివారం పత్రికా ప్రకటన విడుదల చేసింది . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా జులై 14న ఉదయం 9.30 గంటల నుంచి ఏలూరు సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మెగా జాబ్ మేళా జరుగుతుంది. ఈ జాబ్ మేళాకు 39కి పైగా కంపెనీలకు సంబంధిం చిన ప్రతినిధులు హాజరై 3 వేల మందిని అర్హత ప్రామాణికంగా పదో తరగతి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బిఫార్మసీ, ఎంఫార్మసీ, బిటెక్, తదితర కోర్సులు పూర్తి చేసిన వారిని ఆయా ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు. కావున అర్హత గల అభ్యర్థులందరూ ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా ఆన్ లైన్లో రిజిస్ట్రేషన్ లింకు https://naipu nyam.ap.gov.i n/user-registration లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఫార్మల్ డ్రెస్ లో రెస్యూమ్ తీసుకొని హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9493482414, 8978524022, 8143 549464, 96181943 77, 9885519299. నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

# కరెంటు త్రాగునీరు సరఫరాపై దృష్టి: తోట సీతారామలక్ష్మి



భీమవరం, జులై 12: సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని భీమవరం పట్టణం 1 వార్డువారి మెంటేవారితోటలో పట్టణ టిడిపి అధ్యక్షుడు మద్దుల రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి పోలీట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి తొలి ఏడాది పాలనపై ఇంటింటికి వచ్చి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నామని మెంటేవారితోటలో కరెంటు త్రాగునీరు సరఫరా అవంతరాయాల సమస్యపై స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు సంబంధిత ప్రభుత్వ అధికారులతో సంప్రదించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో తలెత్తిన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను సంక్షేమ పథకాల అమలు ప్రజలకు వివరించారు.భీమవరం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము చెల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ స్థానిక పట్టణంలోని 39 వార్డులలో నీ 116 పోలింగ్ బూత్లలో ప్రతిరోజు 40 కుటుంబాలను కలిసి వారి సమస్యలు సలహాలు సూచనలను మై-టిడిపి ఆప్ ద్వారా నమోదు చేస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు క్లస్టర్ ఇంచార్జ్ పొత్తూరి బాపిరాజు






రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్ టిడిపి నాయకులు మెంటే గోపి ఎండి నౌషాద్ గంట త్రిమూర్తులు మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమా బేగం ఎండి షబీనా గంధం రాధా ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు ఎస్కే.రేహమాన్ బైరాతి విజయభాస్కర్ కడలి బాలు నక్కబేన్ని బాతూ నరేష్ సరెళ్ళ రాజేష్ నేదునూరి గంగాధర్ తిలక్ మరపట్ల శ్యాంబాబు యలమంచిలి శ్రీనివాస్ గునుపూడి తిరుపాల్ ఎండి షాభు మల్లువలస రాము ఎస్కే రబ్బాని ఎండి ఫిరోజ్ మండవల్లి ఈశ్వర్ పడమట నరసింహమూర్తి నల్లం గంగాధర్ విజ్జురోతు రాఘవులు భూపతిరాజు బుజ్జిరాజు వార్డు కమిటీల నాయకులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం వాల్ పోస్టర్లు అతికించిన పారా లీగల్ వాలంటీర్లు

**దేవిపట్నం( జులై 12):**
అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండలంలోని పోలీస్ స్టేషన్ మరియు రంపచోడవరం మండలంలోని యూనియన్ బ్యాంక్,స్టేట్ బ్యాంక్,ఐటీడీఏ మొదలైన కార్యాలయాల్లో మధ్యవర్తిత్వం పై అవగాహన వాల్ పోస్టర్లు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ,స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,జ్యుడీషియల్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు రంపచోడవరం ఆదేశాల మేరకు వాల్ పోస్టర్లు అతికించడం జరిగిందని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ




సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీరు తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మధ్యవర్తిత్వం ద్వారానే సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం ఈనెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మధ్యవర్తిత్వం యొక్క ప్రయోజనాలపై ప్రజలకు వివిధ రూపాలలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కావున ప్రజలకు ఏ సమస్య ఉన్న జాతీయ న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించి సమస్యల పరిష్కారం చేసుకుం టారని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్లు యలగాడ నాగేశ్వర రావు,కారం రామన్న దొర,మడకం వరప్రసాద్ దొర, పద్మారావు, కానిస్టేబుల్స్ ధర్మరాజు, వెంకటేశ్వర్లు,ప్రభావతి పాల్గొన్నారు.

# జులై 14 న సోమవారం కాకినాడలో యధావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) వేదిక కార్యక్రమం

కాకినాడ జూలై 11: ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో జూలై 14 వ తేదీన సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు.అర్జీదారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి రాలే ని అర్జిదారులు, వారి యొక్క అర్జీలను \Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు.అర్జీ దార్లు వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

# రప్పా రప్పా కాదు.. చీకట్లో కన్ను కొడితే పనైపోవాలి!

అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో పుష్ప సినిమాలోని రప్పా రప్పా డైలాగ్ కాక పుట్టిస్తున్న విషయం తెలిసిందే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీశ్రేణులు ఏర్పాటుచేసిన బ్యానర్లు, ఫ్లెక్సీలలో రప్పా రప్పా డైలాగు వాడిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వైఎస్ జగన్ నోటినుండి కూడా రప్పా రప్పా డైలాగ్ రావడం, దానికి కౌంటర్ గా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ ఆ డైలాగ్ పైన మాట్లాడడం తెలిసిందే.అయితే తాజాగా మాజీ మంత్రి పేర్ని నాని మరో మరో రప్పా రప్పా డైలాగులు గుర్తుచేసి షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. కృష్ణాజిల్లాలో బాబు షూరిటీ మోసం కార్యక్రమాలలో పాల్గొంటున్న మాజీ మంత్రి పేర్ని నాని చంద్రబాబును, కూటమి ప్రభుత్వాన్ని పదేపదే టార్గెట్ చేస్తున్నారు. పామర్రు, అవనిగడ్డ నియోజకవర్గాలలో తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.ఇక ఈ మీటింగ్ లలో పేర్ని నాని వైసీపీ శ్రేణులను మంత్రి నారా లోకేష్ మాదిరి మీరు కూడా చెడిపోయారా అంటూ ప్రశ్నించారు. లోకేష్ రెడ్ బుక్ అంటే మీరు రప్పా రప్పా అంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఏదైనా చేయాలంటే చీకట్లో కన్ను కొడితే అయిపోవాలి తప్ప రప్పా రప్పా కాదని ఆయన పేర్కొన్నారు. అసలు రప్పా రప్పా మెయిన్ కాదని పేర్కొన్న ఆయన చీకట్లోనే అనుకున్న పని జరిగిపోవాలి అన్నారు.రప్పా రప్పా అని వేలం వెర్రిగా ఎవరు మాట్లాడొద్దని కార్యకర్తలకు చెప్పారు. ముల్లును ముల్లుతోనే తీయాలని చెప్పిన పేర్ని నాని నోటి మాటలతో కాదు సమాధానం ఘాటుగా చెప్పాలన్నారు. ప్రజల మనసులో మన్నన పొందే విధంగా పనిచేయాలని సూచించారు. రప్పా రప్పా అని మాట్లాడితే ప్రజలు మన్నించరని తెలిపారు.అధికారంలోకి వచ్చిన తర్వాత తప్పు చేసిన వారి సంగతి చూడాలని అప్పటివరకు ఈ మాటలు అవసరం లేదని ఆయన సూచించారు. లోకేష్ రెడ్ బుక్ చివరికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రభుత్వానికి ఉరితాడు అవుతుందంటూ మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యానించారు. ఏపీలో వైసీపీ శ్రేణుల రప్పా రప్పా వ్యాఖ్యల నేపథ్యంలో పని చీకట్లో జరిగిపోవాలని చెప్పటం అందరినీ షాక్ కు గురి చేసింది.

## వైసీపీలోకి టీడీపీ ఎమ్మెల్యే, ఇదేం ట్విస్ట్, ఓహో అసలు సంగతి ఇదా!



అమరావతి :రాయలసీమకు చెందిన సీనియర్ నేత, అధికార పార్టీ ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీలోకి వెళుతున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. మహానాడుకు, అసెంబ్లీకి కూడా వెళ్లకపోవడంతో ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే పార్టీ మారబోతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై ఆయన స్పందించారు. తాను తెలుగుదేశం పార్టీని వీడటం లేదని స్పష్టం చేశారు. మంత్రి పదవి రానందువల్లే అసంతృప్తితో ఉన్నాననే వార్తలను ఆయన ఖండించారు. నియోజకవర్గ అభివృద్ధిపైనే దృష్టి సారించానని, ఆరోగ్య సమస్యల కారణంగానే కొన్ని కార్యక్రమాలకు దూరంగా ఉన్నానని తెలిపారు. పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు.రాయలసీమకు చెందిన సీనియర్ నేత, టీడీపీ ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీలోకి వెళుతున్నారా?.. కొంతకాలంగా ఆయన తెలుగు దేశం పార్టీ అధిష్టానంపై అసంతృప్తితో ఉన్నారా?.. మంత్రి పదవి రాలేదని ఆయన అలిగారా?.. అసెంబ్లీకి, కడపలో జరిగిన టీడీపీ మహానాడుకు కూడా అందుకే వెళ్లలేదా?.. తన నియోజకవర్గంలో మరో టీడీపీ నేత పెత్తనం చేయడంపై ఆగ్రహంతో ఉన్నారా?.. అధికార పార్టీలో ఉన్న ఎమ్మెల్యే ఏడాదికే వైఎస్సార్‌సీపీలోకి వెళ్లడం ఏంటి?.. మరో నాలుగేళ్లు అధికారాన్ని వదిలి ఎందుకు వెళ్లాలనుకుంటున్నారు?.. గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాతో పాటుగా ఏపీ రాజకీయాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఇంతకీ ఆ ఎమ్మెల్యే ఎవరు? అనే కదా అనుమానం. ఏపీ రాజకీయాల్లో, రాయలసీమలో, అందులోనూ ఉమ్మడి కర్నూలు జిల్లా రాజకీయాల్లో పరిచయం అక్కర్లేని కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి . అయితే ఈ ప్రచారంపై ఎట్టకేలకు సదరు ఎమ్మెల్యే స్పందించారు.. పార్టీ మార్పుపై క్లారిటీ ఇచ్చారు.కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఓ వెలుగు వెలిగారు.. కాంగ్రెస్ పార్టీ నుంచి మూడుసార్లు ఎంపీగా గెలిచారు. అంతేకాదు కాంగ్రెస్ హయాంలో కేంద్రమంత్రిగా కూడా పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత పరిస్థితి మారింది.. అయినా సరే కోట్ల కుటుంబం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగింది. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి కర్నూలు ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు.. ఆమె భార్య ఆలూరు నియోజకవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని వీడి టీడీపీలో చేరారు.. ఆ ఎన్నికల్లో సూర్యప్రకాష్ రెడ్డి మరోసారి కర్నూలు నుంచి ఎంపీగా.. ఆయన సతీమణి కోట్యల సుజాతమ్మ ఆలూరు నుంచి ఎమ్మెల్యేగా టీడీపీ తరఫున పోటీచేసి ఓడిపోయారు. అయితే కోట్ల దంపతులు 2024లో కూడా ఎంపీగా, ఎమ్మెల్యేగా పోటీచేయాలనుకున్నారు. అయితే టీడీపీ అధినేత చంద్రబాబు ఒకటే టికెట్ ఇస్తానని తేల్చి చెప్పారు. ఈ క్రమంలో కోట్ల సూర్యప్రకాష్ రెడ్డిని ఎంపీగా కాకుండా డోన్ ఎమ్మెల్యేగా పోటీచేయించారు.. ఆయన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిపై విజయం సాధించారు. సూర్యప్రకాష్ రెడ్డి డోన్ ఎమ్మెల్యేగా గెలవడంతో మంత్రి పదవి ఇస్తారని ఆశలు పెట్టుకున్నారు.. కానీ ఆయనకు ఛాన్స్ దక్కలేదు.

## హైదరాబాద్ ఫోర్త్ సిటీ టు అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే.. ఈ మార్గంలో కొత్త ట్రైన్ లైన్ కూడా..!

హైదరాబాద్: తెలంగాణ నుంచి ఎగుమతులు, దిగుమతులు సులభతరం చేసేందుకు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంటోంది. అందులో భాగంగా హైదరాబాద్ ఫోర్త్‌సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాద్ శివారులో డ్రైపోర్టు నిర్మాణం, అక్కడి నుండి మచిలీపట్నం పోర్టుకు రైలు మార్గం నిర్మించాలని ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టులు రెండు రాష్ట్రాల మధ్య వాణిజ్యం, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయని తెలంగాణ అధికారులు ఏపీకి వివరించారు. వీటికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగా.. ఏపీ స్పందన కోసం తెలంగాణ ఎదురుచూస్తోంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా ఆధారిత అభివృద్ధి దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఎగుమతులు, దిగుమతులను సులభతరం చేయడానికి కొత్త ఎక్స్‌ప్రెస్ హైవే, డ్రైపోర్ట్-పోర్ట్ రైలు మార్గాల నిర్మాణాన్ని ప్రతిపాదిస్తోంది. ఈ ప్రతిపాదనలు తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడంతో పాటు, ఏపీతో మెరుగైన అనుసంధానానికి మార్గం సుగమం చేయనున్నాయి. హైదరాబాద్ సమీపంలోని ఫోర్త్‌సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఇటీవల కేంద్ర హోంశాఖ నిర్వహించిన ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై జరిగిన సమావేశంలో ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి గ్రీన్‌సిగ్నల్ లభించింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర ఉపరితల రవాణాశాఖకు సూచించింది.ప్రస్తుతం హైదరాబాద్-విజయవాడ మధ్య 65వ నంబరు జాతీయ రహదారి ఉంది. అయితే, కొత్త ఎక్స్‌ప్రెస్ హైవేను హైదరాబాద్ నుంచి కాకుండా హైదరాబాద్‌కు భవిష్యత్ నగరంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్న ఫోర్త్‌సిటీ నుంచి నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఆలోచనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్అండ్‌బీ స్పెషల్ సీఎస్‌లతో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రోడ్లు భవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చర్చించారు.అమరావతి-ఫోర్త్‌సిటీని కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే వస్తే ఇది విజయవాడ-హైదరాబాద్ ప్రస్తుత జాతీయ రహదారికి సమాంతర రోడ్డు అవుతుందని తెలంగాణ అధికారులు ఏపీ అధికారులకు వివరించారు. ప్రస్తుత జాతీయ రహదారికి అటూఇటూగా 10 కి.మీ. దూరంలో దీన్ని నిర్మిస్తే ప్రత్యేక బెల్ట్‌లా తయారవుతుందని చెప్పారు. మధ్యలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని తెలిపారు.

# మరో టూర్ ప్లాన్ చేసిన జగన్?



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం-జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం..పై వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వరుస పోరాటాలకు దిగారు.ఉమ్మడి గుంటూరు తర్వాత.. చిత్తూరు జిల్లాలో పర్యటించారు జగన్. చంద్రబాబు సొంత జిల్లా ఇది. బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించారు. వారికి అండగా నిలిచారు. తన సంఘీభావాన్ని తెలియజేశారు. మామిడి రైతులు ఎదుర్కొంటోన్న కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నించారు.ఇక తాజాగా మరో జిల్లా పర్యటనకు వైఎస్ జగన్ పూనుకున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 17వ తేదీన ఆయన నెల్లూరు జిల్లాలో పర్యటిస్తారని చెబుతున్నారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో పాటు, ఇటీవలే కొవ్వూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అనుచరుల దాడిలో నష్టపోయిన మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని పరామర్శిస్తారని సమాచారం.ప్రసన్న కుమార్ రెడ్డికి ధైర్యం చెప్పాలని, ఆయనకు అండగా నిలవాలని జగన్ నిర్ణయించుకున్నట్లు జిల్లా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నెల్లూరు జైలులో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని జగన్ కలుస్తారు. నిజానికి ఈ నెల 3వ తేదీ నాడే జగన్ నెల్లూరులో పర్యటించాల్సి ఉన్నప్పటికీ- అది సాధ్యపడలేదు.ఈ పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్సీలు చంద్రశేఖర్ రెడ్డి, తలశిల రఘురామ్, మేరుగ మురళి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, కాకాణి పూజిత ఏర్పాట్లను సైతం పర్యవేక్షించారు. జగన్ నెల్లూరు పర్యటనను అడ్డుకుంటామని, ఆయన హెలికాప్టర్ ను దిగనివ్వబోమని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించడంతో రాజకీయ దుమారం చెలరేగింది.దీంతో తాత్కాలికంగా జగన్ తన నెల్లూరు పర్యటనను వాయిదా వేసుకున్నారు. ఇప్పుడీ పర్యటన ఈ నెల 17వ తేదీన జగన్ చేపడతారని పార్టీ జిల్లా నాయకులు చెబుతున్నారు. దీనిపై వైఎస్ఆర్సీపీ అగ్రనాయకత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కాకాణితో పాటు ప్రసన్నకుమార్ రెడ్డిని పరామర్శిస్తారని అంటున్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ బంపరాఫర్.. భారీగా బస్ ఛార్జీలు తగ్గింపు.. హైదరాబాద్, చెన్నై సహా ఈ రూట్‌లలోనే

అమరావతి : ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త! అనంతపురం నుండి హైదరాబాద్, చెన్నై, తిరుపతి, విజయవాడకు వెళ్లే వెన్నెల ఏసీ, స్లీపర్, ఇంద్ర బస్సుల్లో ఛార్జీలు తగ్గాయి. వెన్నెల బస్సుల్లో 20%, ఇంద్ర బస్సుల్లో 15% వరకు తగ్గింపు ఈనెల 31 వరకు అందుబాటులో ఉంటుంది. తాడిపత్రి నుండి హైదరాబాద్ బస్సు ఛార్జీ రూ.1105 నుండి రూ.884కు తగ్గింది. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరుతున్నారు.ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు బంపరాఫర్ ప్రకటించింది.. బస్ ఛార్జీలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అనంతపురం నుంచి కొన్ని ప్రధాన నగరాలకు వెళ్లే బస్సులు ఛార్జీలను తగ్గించారు. ఈనెల 31 వరకు తగ్గింపు ఛార్జీలు అమల్లో ఉంటాయని.. వెన్నెల ఏసీ, స్లీపర్ బస్సుల్లో 20 శాతం, ఇంద్ర బస్సులకు 15 శాతం ఛార్జీలు తగ్గించినట్లు తెలిపారు. అనంతపురం నుంచి హైదరాబాద్, చెన్నై, తిరుపతి, విజయవాడకు ఈ ఛార్జీలు తగ్గించామన్నారు. అనంతపురం నుంచి వెళ్లడంతో పాటుగా తిరుగు ప్రయాణంలో కూడా ఈ ఛార్జీలు వర్తిస్తాయన్నారు.తాడిపత్రి నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు గతంలో బస్ ఛార్జీ రూ.1105 ఉంటే.. తాజాగా ఆ రేటు రూ.884కు తగ్గించారు. అలాగే అనంతపురం నుంచి విజయవాడ వెళ్లేందుకు గతంలో రూ.961 ఉంటే.. తాజాగా రూ.817కు తగ్గించారు. అనంతపురం నుంచి చెన్నైకు గతంలో రూ.832 ఉంటే.. తాజాగా దానిని రూ.708కు తగ్గించారు. అనంతపురం నుంచి తిరుపతికి గతంలో రూ.579 ఉంటే.. తాజాగా ఆ ధరను రూ.493కు తగ్గిస్తూ ఆర్టీసీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అంటే ఒక్కో రూట్‌లో రూ.100 నుంచి రూ.150 వరకు ఛార్జీలను తగ్గించింది ఆర్టీసీప్రైవేటుకు దీటుగా ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకొనే క్రమంలో వెళ్లేందుకు ఛార్జీలను తగ్గించినట్లు ఆర్ఎం సుమంత్ తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఆషాఢమాసం కావడంతో పెద్దగా ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో.. ఆర్టీసీకి ఆదాయం పెంచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నామన్నారు. ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయంతో ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఊరట లభించింది అని చెప్పాలి. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.అనంతపురం మాత్రమే కాదు




రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లోని ఆయా డిపోల్లో బస్ ఛార్జీలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏసీ బస్సుల్లోనే ఎక్కువశాతం ఛార్జీలను తగ్గించారు. ఆ డిపోలో నుంచి హైదరాబాద్ సహా ప్రధాన నగరాలకు వెళ్లే బస్సుల టికెట్ ధరలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు.

## ఏపీ నుంచి మరో కొత్త వందేభారత్ రైలు.. ఈ రూట్‌లోనే, 12 గంటలు కాదు 9 గంటల్లోనే వెళ్లొచ్చు!



అమరావతి : విజయవాడ నుంచి బెంగళూరుకు వందే భారత్ రైలు నడపడానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రైలు అందుబాటులోకి వస్తే బెంగళూరుకు ప్రయాణ సమయం 8-9 గంటలకు తగ్గుతుంది. తిరుపతి వెళ్లే భక్తులకు కూడా ఇది ఉపయోగపడుతుంది. విజయవాడలో ఉదయం 5:15 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2:15 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరులో మధ్యాహ్నం 2:45 గంటలకు బయలుదేరి రాత్రి 11:45 గంటలకు విజయవాడ చేరుకుంటుంది.దేశవ్యాప్తంగా కేంద్రం వందేభారత్ రైళ్లను నడుపుతోంది.. ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ వస్తోంది. దేశంలోని ప్రధాన నగరాల మధ్య మరికొన్ని వందేభారత్ రైళ్లను నడిపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో ఏపీలో కూడా మరో రెండు, మూడు వందేభారత్ రైళ్లు నడపాలని ఎంపీల నుంచి కేంద్రానికి రిక్వెస్ట్‌లు వెళ్లాయి. విశాఖపట్నం నుంచి బెంగళూరు, చెన్నైకు వందేభారత్ రైలు నడపాలనే డిమాండ్ వినిపిస్తోంది.. అంతేకాదు విజయవాడ నుంచి బెంగళూరుకు కూడా వందేభారత్ రైలు ఖాయమని.. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అంతేకాదు రెండు నెల క్రితమే ఈ రైలుకు సంబంధించి షెడ్యూల్ కూడా వైరల్ అయ్యింది. జూన్, జులైలో ప్రారంభమవుతుందని భావించారు. అయితే ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని.. త్వరలోనే ఈ రైలు పట్టాలెక్కడం ఖాయమంటున్నారు.వాస్తవానికి విజయవాడ నుంచి బెంగళూరుకు రైలు ప్రయాణం దాదాపు 10 నుంచి 12 గంటల పడుతుందని చెబుతుంటారు. విజయవాడ నుంచి బెంగళూరుకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అందుబాటులోకి వస్తే ఈ రైలు ప్రయాణ సమయం 12 గంటలం నుంచి దాదాపు 8 నుంచి 9 గంటలకు తగ్గుతుంది. ఈ రైలు బెంగళూరు వెళ్లే వారికే కాకుండా, తిరుపతి వెళ్లే భక్తులకు కూడా ఉపయోగపడేలా ప్లాన్ చేస్తున్నారు. మంగళవారం మినహా వారానికి ఆరు రోజులు ఈ రైలు అందుబాటులో ఉంటుందని చెబుతున్నారు. 'ఈ రైలులో మొత్తం 8 బోగీలు ఉంటాయి. వాటిలో 7 ఏసీ చైర్ కార్ బోగీలు, 1 ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ బోగీ ఉంటుంది. రైలు నెంబర్ 20711 విజయవాడలో ఉదయం 5.15 గంటలకు బయలుదేరుతుంది. తర్వాత తెనాలికి 5.39 గంటలకు, ఒంగోలు 6.28 గంటలకు, నెల్లూరు 7.43 గంటలకు, తిరుపతి 9.45 గంటలకు, చిత్తూరు 10.27 గంటలకు, కాట్పాడి 11.13 గంటలకు, కృష్ణరాజపురం 1.38 గంటలకు మధ్యాహ్నం 2.15 గంటలకు బెంగళూరు చేరుకునేలా ప్లాన్ చేశారు.' ఈ రైలు (నంబర్ 20712) తిరుగు ప్రయాణంలో బెంగళూరులో మధ్యాహ్నం 2.45 గంటలకు బయలుదేరుతుంది. కృష్ణరాజపురం 2.58 గంటలకు, కాట్పాడి 5.23 గంటలకు, చిత్తూరు 5.49 గంటలకు, తిరుపతి సాయంత్రం 6.55 గంటలకు, నెల్లూరు రాత్రి 8.18 గంటలకు, రాత్రి ఒంగోలు 9.29 గంటలకు, తెనాలి రాత్రి 10.42 గంటలకు, విజయవాడకు రాత్రి 11.45 గంటలకు చేరుకునేలా' ప్లాన్ చేశారంటూ అంటూ చర్చ జరిగింది. ఈ వందే భారత్ రైలు అందుబాటులోకి వస్తే ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుంది అంటున్నారు. ఈ రైలు పట్టాలెక్కితే... విజయవాడ నుండి బెంగళూరుకు 9 గంటల్లో, తిరుపతికి నాలుగున్నర గంటల్లో చేరుకోవచ్చని చెబుతున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# సిద్ధార్థ్ కౌశల్ రాజీనామాపై కేంద్రం నిర్ణయం..!

అమరావతి :ఏపీకి చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్.. రాజీనామా చేశారు. ఇండియన్ పోలీస్ సర్వీసుల నుంచి స్వచ్ఛందంగా పదవీ విరమణ తీసుకున్నారు. దీనికి గల కారణాలను కూడా ఆయన వెల్లడించారు. దీనిపై కొద్దిసేపటి కిందటే ఓ అధికారిక ప్రకటనను విడుదల చేశారు.ఆయన రాజీనామాపై నిర్ణయాన్ని తీసుకుంది. రాజీనామాను ఆమోదించింది. ఈ మేరకు డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ ఓ ప్రకటన విడుదల చేసినట్లు తెలుస్తోంది. కేంద్రం ఆమోదంతో ఇక సిద్ధార్థ్ కౌశల్ అడుగులు ఎటు పడతాయనేది చర్చనీయాంశమౌతోంది.2012 బ్యాచ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్. రాష్ట్ర విభజన అనంతరం ఆయనను ఏపీకి అలాట్ చేసింది డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్. విధి నిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరిస్తారనే పేరుంది. పలు జిల్లాల్లో పోలీస్ సూపరింటెండెంట్ గా పని చేశారు.కృష్ణా, ప్రకాశం, నెల్లూరు వంటి పలు జిల్లాల్లో ఎస్పీగా పని చేశారు. ఆయా జిల్లాల్లో సింహస్వప్నంగా నిలిచారు. విధి నిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరిస్తారని, ఎలాంటి ఒత్తిళ్లకు తల వంచడనే గుర్తింపును తెచ్చుకున్నారు.స్వచ్ఛందంగా పదవీ విరమణ తీసుకున్నట్లు సిద్ధార్థ్ కౌశల్ వెల్లడించారు. ఇటీవలే ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. రాజీనామా చేయాలనేది తన నిర్ణయం వ్యక్తిగత నిర్ణయమేనని, ఇందులో ఎలాంటి ఒత్తిళ్లు లేవని తేల్చి చెప్పారు. కుటుంబానికి కొంత సమయాన్ని, ప్రాధాన్యతను ఇవ్వాల్సి వచ్చిందని పేర్కొన్నారు.రాజకీయ వేధింపులు లేదా.. ఇతరుల బలవంతం కారణంగా ఐపీఎస్ కు రాజీనామా చేయాల్సి వచ్చిందంటూ వెలువడుతున్న వార్తలను సిద్ధార్థ్ కౌశల్ తోసిపుచ్చారు. అవి ఊహాగానాలేనని తేల్చి చెప్పారు. ఆ ప్రచారాన్ని- నిరాధారమైనవిగా, తప్పుదారి పట్టించేవిగా అభివర్ణించారు. స్వేచ్ఛగా, స్వతంత్రంగా రాజీనామా నిర్ణయం తీసుకున్నానని వివరించారు.ఏపీలో పని చేయడం.. అత్యంత సంతృప్తిని ఇచ్చిందని సిద్ధార్థ్ కౌశల్ వ్యాఖ్యానించారు. ఏపీ ఎల్లప్పుడూ తనకు సొంత ఇల్లు వంటిదని, ఇక్కడి ప్రజలతో తనకు విడదీయరాని అనుబంధం ఏర్పడిందని అన్నారు. సుదీర్ఘకాలం సర్వీసు ఉన్నప్పటికీ- ఐపీఎస్ కు అర్ధాంతరంగా గుడ్ బై చెప్పడం అనేక అనుమానాలకు తావిస్తోందనే అభిప్రాయాలు ఉన్నాయి.

## ఫ్రీ హోల్డ్ భూముల పై ప్రభుత్వం తాజా ఉత్తర్వులు, ఇక..!



అమరావతి : ఫ్రీ హెల్డ్ భూముల వ్యవహారంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఏడాది కాలంగా ఈ భూముల విషయంలో ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తుండగా.. తాజా నిర్ణయం ఆసక్తి కరంగా మారుతోంది. వీటి రిజిస్ట్రేషన్లకు అనుమతి కోసం అనేక మంది నిరీక్షి స్తున్నారు. కాగా, ఇప్పుడు ప్రభుత్వం వాటి రిజిస్ట్రేషన్లపై నిషేధాన్ని మరో రెండు నెలలు పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనిపై రైతులు, ఇతరులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.ఫ్రీ హోల్డ్ భూముల వ్యవహారం ఆగస్టు, సెప్టెంబరు నాటికి ఈ సమస్యను కొలిక్కి తెస్తామని రెవిన్యూ అధికారులు చెబుతున్నారు. దసరా నుంచి ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇస్తామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఫ్రీహోల్డ్‌పై ఎటూ తేల్చకుండా కాలం గడిపేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల నిర్వహించిన సమీక్షలో ఫ్రీ హోల్డ్ భూముల వివాదం పరిష్కరించాలని ఆదేశించారు. ఈ భూములకు అర్హులు ఎవరైనా.. ఏ పార్టీ వారు ఉన్నా.. అర్హులను న్యాయం చేయాలని సూచించారు.అసైనీలు భూమిపై పొజిషన్‌లో ఉన్నవి, పక్కా అసైన్‌మెంట్ రికార్డులు కలిగి ఉండి 20 ఏళ్లు గడువు దాటిన వాటిని రాజకీయాలతో సంబంధం లేకుండా ఫ్రీహోల్డ్ చేయాలని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. అసైన్‌మెంట్ రికార్డులు లేని భూములు, కలెక్టర్ ఉత్తర్వులు లేనివి, జీవో 596కి విరుద్ధంగా ఉన్నవి, అధిక విస్తీర్ణం క్లెయిమ్ చేసేవి, అసలైన అసైనీలు భూమిపై పొజిషన్‌లో లేనివి, ఇతరులు క్లెయిమ్ చేసే భూములు, అభ్యంతరాలున్న పోరంబోకు భూములు, 20 ఏళ్ల గడువు దాటని అసైన్డ్ భూములకు ఫ్రీహోల్డ్ వద్దని స్పష్టంగా ఆదేశించారు. కాగా, ఇప్పుడు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో మరో రెండు నెలలు నిషేధం కొనసాగనుంది.

## హైదరాబాద్‌లో చిరుత పులుల కలకలం.. అధికారులు హెచ్చరికలు జారీ



హైదరాబాద్: హైదరాబాద్ ఐ=ఐూఆధ్వర్యంలోని బాలాపూర్ ఆర్‌సీఐ ప్రాంగణంలో చిరుత పులులు సంచరించినట్లు తెలిసింది. దీంతో =జ× అధికారులు వెంటనే అటవీశాఖకు సమాచారం అందించారు. ఉద్యోగులు, డిఫెన్స్ ల్యాబ్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.హైదరాబాద్‌లోని రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థకు చెందిన రీసెర్చ్ సెంటర్ ఇమారత్ ప్రాంగణంలో చిరుత పులుల సంచారం తీవ్ర కలకలం రేపింది. బాలాపూర్‌లోని =జ×లో రెండు రోజుల క్రితం ఒక వాచ్‌మెన్ పెద్ద జంతువులను చూసినట్లు, అవి చిరుత పులుల్లా ఉన్నాయని అధికారులకు తెలిపారు. మరుసటి రోజు ఒక శునకం అనుమానాస్పదంగా మృతి చెంది ఉండటంతో చిరుత పులులు ఉన్నాయనే అనుమానాలు మరింత బలపడ్డాయి. దీంతో ఆర్‌సీఐ అధికారులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న =జ× ప్రాంగణం, దట్టమైన వృక్ష సంపద, జలాశయాలతో కూడి ఉండటంతో అటవీ జంతువులకు ఆవాసంగా మారే అవకాశం ఉంది. అటవీ శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగి ఆర్‌సీఐ లోపల విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే, ఎక్కడా చిరుత పులుల జాడ కనిపించలేదు. అయినప్పటికీ ముందు జాగ్రత్త చర్యగా ఉద్యోగులను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆర్‌సీఐ ప్రాంగణంలో రెండు చిరుత పులులు తిరుగుతున్నాయన్న సమాచారంతో డిఫెన్స్ ల్యాబ్ స్కూల్ ప్రిన్సిపల్ శుక్రవారం తల్లిదండ్రులకు హెచ్చరికలు జారీ చేశారు. పిల్లలను ఒంటరిగా బయటికి పంపవద్దని, మేనేజ్‌మెంట్ సూచనల మేరకు ఈ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. బాలపూర్ పోలీసులు సైతం అప్రమత్తమై, సంచరిస్తున్న జంతువులు ఏంటో స్పష్టంగా తెలిసే వరకు సిబ్బంది, ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గత కొన్నేళ్లుగా హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో, ముఖ్యంగా అటవీ ప్రాంతాలకు ఆనుకొని ఉన్న నివాస, పారిశ్రామిక ప్రాంతాల్లో వన్యప్రాణుల సంచారం పెరుగుతోంది. చిరుత పులులు, నక్కలు, అడవి పందులు వంటి జంతువులు ఆహారం, నీటి అన్వేషణలో మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇది మానవ-వన్యప్రాణుల సంఘర్షణకు దారితీస్తోంది. గతంలో కూడా హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, నార్సింగి వంటి ప్రాంతాల్లో చిరుత పులులు సంచరించిన ఘటనలు నమోదయ్యాయి. అటవీ ప్రాంతాలు తగ్గిపోవడం, అక్రమ ఆక్రమణలు, వన్యప్రాణుల ఆవాసాలు ధ్వంసం కావడం వంటి కారణాలు ఈ సంఘర్షణకు దారితీస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే ఆర్‌సీఐ వంటి కీలకమైన రక్షణ సంస్థ ప్రాంగణంలో చిరుత పులుల సంచారం ఆందోళన కలిగిస్తోంది. అటవీ శాఖ అధికారులు, స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేస్తూ, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని, ప్రజల భద్రతను నిర్ధారించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## చంద్రబాబు ఎలా తొక్కేస్తున్నారంటే ? జగన్ షాకింగ్ ట్వీట్..!



అమరావతి : ఏపీలో తాజాగా ఏడాది పాలన పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం అధికార యంత్రాంగంతో ప్రశ్నించే గొంతుల్ని అణచివేస్తోందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. ప్రశ్నించే, నిరసన తెలిపే మరియు సమావేశమయ్యే హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, పౌరులు తమ మనోవేదనలను స్వేచ్ఛగా వ్యక్తీకరించడానిక, జవాబుదారీతనం కోరుకోవడానికి అధికారం ఇస్తుందని, అయితే ఏపీలో ఈ ప్రాథమిక ప్రజాస్వామ్య ప్రక్రియ చంద్రబాబు నేతృత్వంలోని నిరంకుశ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా నలిపేస్తోందన్నారు.పోలీసు అధికారాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా అసమ్మతిని అణచివేస్తున్నారని, పోలీసు రాజ్యం, నియంతృత్వ వాతావరణాన్ని సృష్టిస్తుందని జగన్ ఆరోపించారు. చట్టబద్ధమైన ఆందోళనలను లేవనెత్తడానికి ప్రజలు లేదా ప్రతిపక్షాలు చేసే ప్రతి ప్రయత్నాన్ని అణచివేత, వేధింపులు , కల్పిత చట్టపరమైన కేసులతో అడ్డుకుంటున్నారన్నారు. ఇది అసమ్మతికి చోటు లేకుండా చేస్తుందని, ప్రజాస్వామ్య స్వేచ్ఛపై ఈ ఉద్దేశపూర్వక దాడి రాష్ట్రంలో ప్రజాస్వామ్యం యొక్క సారాంశంపై దాడి అన్నారు. ప్రతిపక్షం, ప్రజలు, ప్రజాస్వామ్య ప్రక్రియలను క్రమబద్ధంగా అణచివేయడమే దీని ఉద్దేశమని విమర్శించారు.ఇలాంటి అణచివేతలకు తాజాగా చోటు చేసుకున్న ఐదు ఘటనల్ని జగన్ ఉదాహరణగా చూపారు. ఇందులో ఈ ఏడాది ఫిబ్రవరి 19న గుంటూరు మిర్చి యార్డ్ కు తాను వెళ్లి టూర్ లో నమోదు చేసిన కేసులు, అలాగే ఏప్రిల్ 8న రామగిరిలో లింగమయ్య కుటుంబ పరామర్శకు తాను వెళ్లినప్పుడు నమోదు చేసిన కేసులు, అలాగే జూన్ 11న పొదిలిలో పొగాకు రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు పెట్టిన కేసులు, రిమాండ్ కు కోర్టు నిరాకరించడం, జూన్ 18న సత్తెనపల్లిలో పోలీసు దాడుల్లో ఆత్మహత్య చేసుకున్న కుటుంబ పరామర్శకు వెళ్లినప్పుడు నమోదు చేసిన కేసులు, రిమాండ్లు, చివరిగా బంగారుపాళ్యంలో ఈ నెల 9న మామిడి రైతుల పరామర్శకు వెళ్లిన సందర్భంగా 20 మందిని అనధికారికంగా కస్టడీలోకి తీసుకోవడం వంటివి ఉన్నాయి.వీటిలో ప్రతి సందర్భంలోనూ అధికారులు “ఇతరులు” అనే అస్పష్టమైన సూచనలతో పాటు ముగ్గురు లేదా నలుగురు పేర్లను జాబితా చేస్తారని, దీని వలన వారు తరువాత ఎక్కువ మందిని ఏకపక్షంగా లక్ష్యంగా చేసుకునే అవకాశం లభిస్తుందని జగన్ తెలిపారు. తన ప్రతి టూర్ సమయంలో, ప్రజల కదలికలను అరికట్టడానికి పోలీసులు తమ అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలకు ముందస్తు నోటీసులు ఇస్తున్నారని, ముందస్తు నిర్బంధాలు చేస్తున్నారని తెలిపారు. ఇన్ని వేధింపుల మధ్య కూడా ఏకైక ప్రతిపక్షం వైసీపీ బాధ్యతగా సమస్యలు పరిష్కరిస్తోందన్నారు.

## ఢిల్లీలో కుప్పకూలిన నాలుగంతస్తుల భవనం.. శిథిలాల క్రింద జనం!



అమరావతి : దేశ రాజధాని ఢిల్లీలో నేడు ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. .ఈరోజు ఉదయం ఏడు గంటల సమయంలో నార్త్ ఈస్ట్ ఢిల్లీలోని జనతా మజ్దూర్ కాలనీలో నాలుగు అంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఇటీవలే ఒక భవనం కుప్పకూలగా తాజాగా మరొక సంఘటన చోటు చేసుకోవడం ఢిల్లీ వాసులను ఆందోళనకు గురిచేస్తుంది.

ఢిల్లీలో కుప్పకూలిన నాలుగంతస్తుల బిల్డింగ్

అయితే ఈ బిల్డింగ్ శిథిలాల కింద 12 మంది వరకు చిక్కుకున్నారని సమాచారం. బిల్డింగ్ కూలిపోయిన ఘటన తర్వాత సమాచారం అందుకున్న ఢిల్లీ ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ టీం ప్రస్తుతం సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు ఈ ఘటనలో నలుగురుని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. గాయాల పాలైన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు.

రంగంలోకి ఏడు అగ్నిమాపక బృందాలు, రెస్క్యూ టీం లు

ప్రస్తుతం పోలీసు ఉన్నతాధికారులు ఘటనా స్థలంలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. శిథిలాల కింద ఉన్న అందరిని బయటకు తీసుకురావడానికి పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం ఏడు అగ్నిమాపక బృందాలు, రెస్క్యూ టీం లు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ప్రమాదానికి కారణాలు ఇప్పటివరకు తెలియ రాలేదు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

శిథిలాల క్రింద చిక్కుకున్న వారిని బయటకు తీసే యత్నం

నాలుగు అంతస్తుల బిల్డింగ్ కుప్పకూలి పక్కనే ఉన్న భవనాలపైన పడింది. దీంతో ఆ ఇళ్ళు కూడా బాగా దెబ్బతిన్నాయి. స్థానికులు కూడా పెద్ద ఎత్తున సహాయక చర్యలలో పాల్గొంటూ శిథిలాల కింద ఉన్న వారిని బయటకు తీయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్న క్రమంలో ఈ సంఘటన పైన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ఢిల్లీలో వరుస ఘటనలు.. ఆందోళనలో స్థానికులు

కాగా ఇటీవల నిన్న తెల్లవారుజామున ఆజాద్ మార్కెట్ ఏరియాలో ఒక బిల్డింగు కుప్పకూలింది. ఈ ఘటనలో 45 సంవత్సరాల పప్పు అనే వ్యక్తి చనిపోయాడు బిల్డింగ్ సమీపంలో మెట్రో నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో మెట్రో పనుల కారణంగా బిల్డింగ్ కుప్పకూలి ఉండవచ్చని అధికారులు భావించారు. ఈ ఘటన మరిచిపోకముందే మళ్లీ నేడు నాలుగం తస్తుల బిల్డింగు కుప్పకూలడం స్థానికులకు ఆందోళన కలిగిస్తుంది.

## అమరావతిలో ఏం జరుగుతోంది- తాజా నిర్ణయంతో..!



అమరావతి : అమరావతి నిర్మాణం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. నిధుల సమీకరణ.. నిర్దేశిత లక్ష్యం మేరకు నిర్మాణాల దిశగా అడుగులు వేస్తోంది. రాజధానిలో కొత్త భవనాల డిజైన్లు.. నిర్మాణాల పైన నిర్ణయం తీసుకున్నారు. కాగా, ఇప్పటికే ప్రపంచ బ్యాంకు - ఏడీబీ తో పాటుగా హడ్కో నుంచి ఏపీ రాజధాని కోసం నిధుల సమీకరణ జరుగుతోంది. మరింతగా కేంద్రం నుంచి సహకారం ప్రభుత్వం ఆశిస్తోంది. ఇక.. రెండో విడత భూ సమీకరణ పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో.. ఇప్పుడు ఢిల్లీ పర్యటన వేళ చంద్రబాబు అమరావతి పై కీలక చర్చలు చేయనున్నారు.

కొత్త లక్ష్యాలు: అమరావతి నిర్మాణాల పైన ప్రభుత్వం దశల వారీగా పూర్తి చేసేలా కార్యాచరణ సిద్దం చేసింది. ఇదే సమయంలో రాజధానికి ఎక్కడా నిధుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక..

అమరావతి “ఐకానిక్” వారధి నిర్మాణ అంచనా వ్యయం 2602.46 కోట్ల రూపాయలుగా తెలు స్తోంది. అదే విధంగా ఇంటర్నల్ రింగ్ రోడ్ అంచనా వ్యయం 8,800 కోట్ల రూపాయలుగా అంచ నా వేస్తున్నారు. నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహానికి 500 కోట్ల రూపాయల వ్యయ అంచనాగా చెబుతున్నారు. వీటికి నిధుల సమీకరణ పైన ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. మరో 20 కీలక పనుల కు పాలనా పరమైన అనుమతులు ఇవ్వాల్సి ఉంది. ఈ సమయంలో చంద్రబాబు ఈ నెల 14న ఢిల్లీ వెళ్తున్నారు. కేంద్రంతో అమరావతికి నిధుల అంశం పైన చర్చించనున్నట్లు తెలుస్తోంది.

నిధుల సమీకరణ: ఇప్పటికే కేంద్రం చొరవతో మంజూరు అయిన ప్రపంచ బ్యాంకు - ఏడీబీ రుణాన్ని కేంద్ర గ్రాంటు గా మార్చాలని ఏపీ ప్రభుత్వం కోరుతోంది. దీని పైన ఇప్పటికే మంతనాలు ప్రారంభమయ్యాయి.


ఇక.. 31 మార్చి 2028 నాటికి అమరావతిలో ప్రభుత్వ- సంబంధిత అభివృద్ధి పనులన్నీ పూర్త య్యేలా ప్రణాళిక సిద్దం చేస్తున్నారు. అందులో భాగంగా 31 మార్చి 2027 నాటికి, తొలి రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ హ్యాపీ నెస్ట్ పూర్తి చేయాలని ప్రణాళికలు సిద్ధమయ్యాయి. మార్చి 2028 నాటికి లెజిస్లేచర్ భవనం, ప్రభుత్వ కార్యాలయాల టవర్లు పూర్తి చేయాలని టార్గెట్ గా నిర్ణయించారు. ఆ తరువాత ఇంటీరియర్ పనులు పూర్తి చేయనున్నారు. హైకోర్ట్ భవనం మొత్తం మార్చి 2028 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు.

తాజా నిర్ణయంతో : ఐకానిక్ భవనాలకు నిధుల అంశం పైన ప్రతిపాదనలు సిద్దం చేస్తున్నారు. ఇక.. అమరావతి తొలి గృహ ప్రవేశాల ముహూర్తం ఖరారు అయింది. 2026 సంక్రాంతి రోజున శు భముహూర్తం గా ప్రభు భావిస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర మంత్రులు, హైకోర్ట్ జడ్జిలు, శాసన మండలి, శాసనసభ సభ్యులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శుల బంగళాలు, అఖిల భారత సర్వీసుల అధికారుల నివాస సముదాయం 2026 జనవరి 15 నాటికి సిద్ధం చేయాలని నిర్ణయించారు. దీంతో, ఇప్పుడు ఆర్థిక సమస్యలు రాకుండా కేంద్రం మద్దతు అవసరమని భావిస్తున్న ప్రభుత్వం.. ఈ దిశగా చేస్తున్న ప్రయత్నాలకు ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# India's grand rewrite of communication order

The WAVES summit will drive the country's creative economy through intellectual property creation and develop its M&E infrastructure. It will also help build the industry's capacity to create a skilled workforce for global needs As the final countdown to the WAVES Audio Visual & Entertainment Summit draws near, the moot question remains: how will the global communication ecosystem respond to the vision, challenges, and opportunities unleashed by the four-day summit in Mumbai from 1 May? More than just another gathering, WAVES is a seismic shift. It promises to reorient the way we understand, design, and deliver the future of media and entertainment (M&E). With an architecture built around inclusivity, imagination, and integrated diplomacy, the summit is poised to be a landmark "Communication Moment" for the world.Through its immersive curation of threads, themes, ideas, and tools, WAVES will redraw the boundaries of what M&E can mean in an era marked by disruption and reinvention.At the heart of this transformation lies a compelling proposition: that the summit is not merely about showcasing creativity — it is about systematising it. The real takeaway from WAVES 2025 is not just the exchange of ideas, but the articulation of a futuristic communication order — one that interweaves Commerce, Creativity, Content, and Culture into a coherent, collaborative, and globally relevant vision.From the outset, WAVES has been propelled by an unflinching commitment to innovation and ideation. As the inaugural edition, it places "Communication First" not just as a slogan but as an organising principle. For perhaps the first time, a summit in the M&E space has been imagined as a "Communication Mahakumbh", where continuity meets disruption, and heritage is re-engineered through innovation.The four identified pillars of WAVES — Broadcast & Infotainment, AVGC-XR, Digital Media, and Films — each distinct in their scope, nevertheless converge powerfully in intent and deliverables. Together, they represent a conscious synthesis of old and new, traditional mediums and emerging technologies, global ambitions and local identities.What sets WAVES apart is its ability to harmonise these forces into a dynamic, composite framework. In doing so, it sketches the contours of a new communication order — one led by India, but built for the world. The catalytic force behind this vision has been the launch of Create in India: Season I, an initiative that has electrified the industry with its participatory energy and collaborative ethos.It has thrown open the doors to storytellers, technologists, investors, and policymakers, crafting a rich ecosystem of engagement that mirrors the complexity of the M&E sector itself.The themes and templates curated under this banner are refreshingly forward — looking. They tackle not just today's industry pain points but anticipate tomorrow's cultural, economic, and technological shifts. From decentralisation of narratives and platform-neutral storytelling to immersive formats and multilingual access, WAVES has laid down a clear thesis: the future belongs to those who dare to reimagine.In doing so, it positions India as the Content Hub of the World, a nation not just exporting stories, but shaping the very grammar of global storytelling. The commercial vision that undergirds this ambition is bold and aspirational, showcasing India's intent to lead not only through scale, but through thought leadership.WAVES 2025 emerges at a moment when the "Creator Economy" is reshaping global production — consumption cycles. Here, India is not a passive participant but a proactive architect; fusing its demographic dividend, cultural wealth, and technological prowess into an unbeatable formula for soft power.WAVES is the conduit through which this soft power is being systematised, internationalised, and strategically leveraged.It is not just a summit. It is a signal — a signal that India is ready to anchor the future of M&E diplomacy through stories, ideas, and innovations that resonate across borders.The kinetic current of visibility, opportunity, collaboration, and growth generated by WAVES is designed to have a lasting ripple effect, influencing how future summits around the world are conceived, especially in terms of fostering international tie — ups, cinematic synergies, and media-tech alliances.At its core, WAVES is a think tank in motion — where storytelling meets strategy, policy meets participation, and art meets action. By blurring the lines between entertainment and engagement, it reminds the world that M&E is no longer a side-show to diplomacy. It is diplomacy. In an increasingly multipolar world, cultural influence is power. And the medium through which that power is asserted is communication — fluid, visual, participatory.Through M&E, nations now shape perceptions, steer conversations, and signal intent. WAVES situates India's M&E industry squarely within this strategic frame, projecting it as a potent tool of statecraft and global engagement. The brilliance of WAVES lies in its refusal to chase uniformity. It understands that the future of M&E is not about amplifying one dominant voice but about curating a chorus of perspectives.As the world negotiates climate shifts, social transformations, digital disruptions, and identity politics, storytelling must evolve — from monologue to mosaic.India, with its plurality of languages, genres, and formats, offers a compelling framework for this evolution. WAVES is a celebration of that plurality. It is a staging ground for narratives that are rooted in tradition but responsive to the future – narratives that can travel far, yet stay authentic. In a time where content is everywhere, WAVES is a reminder that context is king.And in this context, India leads not just as a creator, but as a curator of meaning in a fragmented world. To conclude, one of the key objectives of the summit is to have global M&E leaders invest in India.A lot of hard work and thought has gone into WAVES and officials are upbeat about its success. Sanjay Jaju, Secretary, I&B Ministry, said WAVES would be the first-ever global summit covering the entire gamut of the M&E industry.The most promising aspect of WAVES is the interest it has generated across the globe. The international outreach of the summit is evident by a line-up that boasts Adobe CEO Shantanu Narayen, YouTube CEO Neal Mohan, Instagram Head Adam Mosseri, Netflix CEO Ted Sarandos, marketing agency WPP's CEO Mark Read, Spotify's Chief Public Affairs Officer Dustee Jenkins, and NVIDIA's Vice President Richard Kerris — all of them will be part of the programming roster.The Ministry hopes that the summit will promote India as a "one-stop destination" for content creation, drive the country's creative economy through intellectual property cre-

# UCC on the horizon



As the BJP frames the Uniform Civil Code as a step toward national integration and gender justice, critics warn of growing unrest and constitutional challenges aheadAfter the controversial passage of the Waqf Bill, the Modi Government plans to implement the equally or even more contentious Uniform Civil Code (UCC) passed last year.This raises the question of whether it is the right time to push for the UCC amid ongoing protests against the Waqf Bill, which began after the UCC was approved in Parliament last year.The BJP has released a video recently on the achievements of Modi's first year in his third term and is preparing for the UCC implementation. The video, titled 'Big Moves Under Modi 3.0 — The Journey Has Just Begun...', suggests prioritising the UCC. The video presents it as an important step towards national integration and gender equality.Despite being proposed and withdrawn twice in 2019 and 2020, the UCC bill was eventually approved by Parliament last year. For the BJP, the UCC is a crucial part of its political agenda, alongside the completion of the Ayodhya temple and the abrogation of Article 370 in Jammu and Kashmir. The UCC is a complex issue.It has several angles, such as political, legal, legislative, religious, gender, and Constitutional perspectives. The country witnessed angry agitations even during the passage of the law. Just as the Waqf Act creates unrest, the UCC is bound to trigger nationwide agitations.It is worth noting that while many countries like France, the United Kingdom, the United States, and Australia have a UCC, others like Kenya, Pakistan, Italy, South Africa, Nigeria, and Greece do not.Prime Minister Modi defended the implementation of the UCC in Lok Sabha in December last year, stating that the Constituent Assembly, which drafted the Indian Constitution, wanted the Uniform Civil Code to be enacted by an elected Government.He also highlighted that BR Ambedkar, the chief architect of the Indian Constitution, strongly advocated for a uniform civil code preventing one-sided claims.The Apex Court also emphasised the need for a Uniform Civil Code (UCC) in 1985 to maintain national unity and recommended a single law for all citizens in 1995. In 2019, the Modi Government reaffirmed its commitment to the UCC.The Court had also declared Triple Talaq unconstitutional, promoting gender justice. Minority groups feel that personal laws are vital to cultural and religious identities, and implementing a Uniform Civil Code (UCC) could infringe on religious freedom under Article 25 of the Constitution. India currently has separate personal laws for various religious communities, including Hindus, Muslims, Christians, and Parsis, which govern issues like marriage, divorce, and inheritance. The UCC supporters argue for one law for all citizens.Moreover, experts warn that the UCC could overstep state legislative authority, challenging the principles of cooperative federalism. The Portuguese Civil Code, introduced in the 19th century, is still in effect in Goa and has not been replaced since the state's liberation.Early this year, Uttarakhand implemented the UCC for the state. Other BJP-ruled states like Assam and Maharashtra want to push it through.The BJP may want to replicate this in different states.The challenges of implementing the UCC are many.While supporters argue for a UCC implementation, others caution against it, citing the need to respect religious and cultural diversity. The lack of consensus among political parties presents a formidable challenge. Many opposition parties and even some NDA allies, and some communities like the Muslims, have strongly opposed it. Ensuring effective implementation across the vast and diverse India is formidable, as it requires preparations for administration, infrastructure, resources, and significant public awareness and education about the UCC. Implementing the UCC brings up concerns about religious freedom and cultural identity.While the Supreme Court upholds the constitutional validity of the Uniform Civil Code, implementing it remains a contentious issue in Indian society and politics. It is a highly sensitive issue in India, with diverse cultures.Many minority communities are concerned about the potential risks to their religious liberties, highlighting the complexity of the issue.The Modi Government claims that the Uniform Civil Code (UCC) will secure equal property rights for women, ensuring fair distribution of a deceased person's assets among the spouse, children, and parents. Previously, only mothers inherited the property.Both parties need to give grounds for divorce. Some communities, like Muslims, are apprehensive that a UCC could undermine this and the protections that the Constitution has provided. Implementing a UCC due to concerns about losing their cultural identity or traditional practices is a key fear. It will be prudent to address the complexities of the implementation before pushing it through, mainly to avoid law and order agitations at the ground level.There are already demonstrations against the Waqf Bill, and the intention to implement the UCC will only add to the unrest. Therefore, a balanced approach, ensuring the rights of all communities, is the only way forward apart from mobilising a political consensus.

# The use and misuse of forensic audits

Forensic audits serve a critical function in modern corporate governance, offering a structured mechanism to uncover financial irregularities and support legal proceedings with credible, admissible evidenceForensic audits, though crucial in uncovering financial wrongdoing, can also be misused by management for political, retaliatory, or self-serving purposes. At its core, a forensic audit is a specialised examination of financial records, combining accounting expertise with investigative techniques. Its goal is to uncover evidence that can be presented in legal proceedings — be it fraud, embezzlement, money laundering, or other financial crimes. These audits aim to produce legally admissible evidence to support civil or criminal cases.Despite the utility of forensic audits in detecting fraud or financial misstatements and providing evidence in legal disputes, forensic audits can also be strategically misused against an individual manager. They might be manipulated to shift blame for larger organisational issues onto someone, often to deflect attention from systemic failures. In some cases, they are weaponised as retaliation against whistle-blowers or dissenters.Management may use audits to intimidate or discredit employees or executives they wish to remove. Sometimes, they are launched as "fishing expeditions"— lacking specific allegations but hoping to uncover something incriminating or punish the auditee through just the process.There are several malafide motives behind such misuse. One is deflection — shifting attention away from the management's misconduct by scapegoating a subordinate. Another is the pursuit of vendetta, where a forensic audit becomes a tool to settle personal or professional grudges. In organisations plagued by internal power struggles, audits are sometimes commissioned to eliminate rivals in leadership roles. Faced with public scandals or investor scrutiny, companies may resort to scapegoating through audits to appear proactive while protecting influential individuals. A particularly disturbing tactic is the suppression of whistle-blowers, wherein the audit becomes a tool to isolate or silence someone who dared to question malpractice.A compelling example is the Ranbaxy case. An irreproachable employee who revealed corporate wrongdoing was subjected to a forensic audit and forced to resign. Years later, vindication came when Ranbaxy was penalised with a $500 million criminal fine for selling adulterated drugs and making false claims. The whistle-blower received $48.6 million from the federal share. Ultimately, Ranbaxy collapsed under the weight of its unethical practices.In another case involving a multinational subsidiary in India, the company's management launched a forensic audit as it was certain that the upright Indian leadership would not endorse malpractice or miscreants that had or may have — come to its notice. The leader and his entire team, however, were exonerated entirely, emerging from the audit with a formal certificate of exemplary conduct. While most board members urged the leader to stay, one warned him that pursuing legal action would be futile since the company could "buy the judges." Choosing integrity over confrontation, the employee left with the commendation in hand.What followed was remarkable: sixteen top-performing managers resigned soon after (all on the same day in solidarity), triggering a mass exodus. In response, the management falsely claimed that all of them, including the leader, had been found guilty, despite documented evidence of their exoneration. This fabricated narrative was seemingly crafted to mislead remaining employees — lest they leave too — and justify the audit to higher authorities within the company. Management even rewarded those who supported this misleading version of events, thereby creating a culture of fear and false consensus.Such incidents provoke crucial questions: What should management do when a forensic audit clears an employee and affirms their leadership? Is a certificate of honour enough to undo the emotional and reputational damage inflicted?When an employee chooses to leave after being exonerated, is maligning them not a short-sighted strategy with long-term adverse consequences — both for the company's image and for those who engage in it?And what of those who initiated the audit and now manipulate public opinion within the organisation to shield themselves from internal accountability? These are not rhetorical questions. They require serious introspection by regulators, HR heads, audit firms, courts, and the media. Every corporate manager with integrity should reflect on these situations and choose their associations wisely.For upright employees targeted by a malicious forensic audit, the path forward demands resilience and strategy. First, it is essential to cooperate fully and transparently with the audit team. Any attempt to withhold information may raise doubts. Keeping thorough documentation — emails, reports, transaction records — can prove invaluable. Seeking legal counsel at the earliest stage is critical; an attorney can protect one's rights and challenge the audit's legitimacy if needed. Being proactive by providing evidence of compliance can further strengthen one's position. If retaliation is suspected, whistle-blower protections should be explored under applicable laws.

# The cultural reckoning of a nation


As India rises on the global stage, it is beginning to confront and reclaim narratives long buried by post-independence consensus. This is not regression — it is renewal In an increasingly polarised media landscape, especially outside India, it has become routine to portray cultural productions such as Chhaava — the recent historical about the torture and execution of Maratha leader Chhatrapati Shambhaji Maharaj at the hands of Mughal emperor Aurangzeb, as tools of political messaging. Yet to reduce such works to mere propaganda is to misunderstand a far more complex and necessary civilisational shift.To accuse Prime Minister Narendra Modi of stoking divisiveness each time history is revisited is not only simplistic — it is a refusal to engage with the deeper process underway in India: a long-deferred reckoning with its past. This is not a distortion of historical memory but a release of long-suppressed narratives. Far from being a cultural regression, it reflects the growing maturity of a democracy that is learning to look itself in the mirror, however uncomfortable the image may be.For decades, certain episodes of India's history, many of them documented, studied, and preserved through folklore and regional traditions — were curiously marginalised in mainstream discourse. The reasons were often political: the forging of national unity in the wake of Partition demanded a careful, often sanitised story of the past. But this came at the cost of clarity. The spiritual resistance of Sikh gurus, the armed struggle of Maratha warriors, the contributions of revolutionaries such as Veer Savarkar, and even the traumas of India's wars and internal displacements were frequently consigned to footnotes.Chhaava is only the latest in a line of films Uri, The Kashmir Files, to name a few, that challenge this



selective remembering. None of these films present new "facts". Rather, they give voice to chapters that were absent from cultural and institutional platforms for decades. Predictably, the sudden presence of these suppressed truths in the public square has unsettled some sections of society. But this discomfort speaks less to historical inaccuracy and more to an ideological dissonance — the shock of losing monopoly over historical interpretation.To argue that this is the majority "asserting its narrative" misses a more vital point: must the pain of the majority always be dismissed as majoritarianism? India, with its civilisational ethos of resilience and coexistence, once mistook acceptance for passivity. Not any more. As the country ascends towards great power status, it is beginning to shed these reflexes.The process requires clarity, not confusion; memory, not myth. It will test not only India's democratic institutions but also its emotional and historical intelligence.PM Modi's declaration of 14 August as Partition Horrors Remembrance Day is emblematic of this new posture. It was not a call to vengeance but to reflection — a national gesture honouring the millions displaced or killed during Partition and a reminder that social divisions must be confronted, not buried. As the Prime Minister himself stated, the day is meant to "remove the poison of social divisions, disharmony, and further strengthen the spirit of oneness". That such a move is viewed as politically motivated in some circles reveals more about entrenched biases than about the act itself.The criticism, then, needs to be reframed. Why did it take India more than seventy years to allow mainstream films on such episodes? Why were imperial invaders like the Mughals consistently romanticised while the resistance they faced from native dynasties was downplayed? Why, until very recently, did Indian cinema steer clear of stories that showed the armed forces in active combat, or acknowledge that India fought four wars over Kashmir between 1947 and 1999?The idea that India is sliding into cultural intolerance because certain stories are now being told is ironic, especially when one considers the long-standing stereotyping of Sindhis, Parsis, Sikhs, and others in Indian films of the 1950s through the 1990s. If anything, today's cinema is less caricatured, more layered, and finally courageous enough to explore civilisational complexity without being hemmed in by post-independence dogma.There is also a geopolitical dimension to this debate. In contrast to authoritarian states like China, where historical memory is tightly controlled by the state, India remains a democratic and open society. Its cultural expression — however noisy or chaotic — is a sign of institutional resilience. India is not perfect, but it is plural. It is not uniform, but it is unafraid to debate. And that very openness, while a source of domestic contestation, is what makes India a more viable long-term partner for the democratic world.Some argue that this cultural assertiveness will make India less tolerant. But the greater risk lies in suppressing civilisational memory in favour of a bland, borrowed consensus. As India becomes more geopolitically important, economically, strategically, and demographically, it will naturally also face more pressure to conform to global narratives shaped elsewhere. Expecting the world order to let a rising India be is naïve. These very tools — cinema, media, social debate — will be used to push back against its rise. But the country is now more aware than ever that strength must come from a sense of historical rootedness, not denial.In this context, Chhaava is not a piece of political theatre. It is part of a larger moment — an opening up of the cultural space where India's diverse past can be re-examined with courage and complexity. It is not about stoking communalism.It is about recognising that trauma, when acknowledged honestly, need not lead to vengeance; it can lead to reconciliation. The global tendency to interpret India's cultural debates through the prism of immediate electoral politics misses the scale of what is happening. India is not just changing Governments. It is rediscovering itself.The next fifty years will be critical. If India is to fulfil its potential as a stabilising power in the multipolar world, it must continue on this path of self-clarification.Not all truths will be comfortable. But no democracy, especially one as large and diverse as India — can afford to run from them. Cinema may not be a constitutional tool, but it is a cultural one.And if it becomes the vehicle through which India finally tells the whole story of itself, the world should not fear it. It should listen.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# చరిత్ర సృష్టించిన ఇటలీ జట్టు!



టీ20 క్రికెట్ పరిచయం తర్వాత ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ప్రజాదరణ పొందుతోంది. మూడు గంటల్లోనే మ్యాచ్ ఉత్సాహంగా ముగుస్తుంది. కాబట్టి అనేక యూరోపియన్ దేశాలు క్రికెట్ ఆడేందుకు ఆసక్తిని చూపుతున్నాయి. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న టీ20 ప్రపంచ కప్ టోర్నీకి ఇటలీ మొదటిసారిగా అర్హత సాధించింది. దీని ద్వారా ఇప్పటివరకు క్రికెట్ వైపు చూడని యూరోపియన్ దేశాలలో ఇటలీ అర్హత సాధించడం ఒక ప్రత్యేకత.టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ కోసం యూరోపియన్ ప్రాంతీయ క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఇటలీ, నెదర్లాండ్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఇటలీ నిర్దేశించిన 135 పరుగుల లక్ష్యాన్ని నెదర్లాండ్స్ జట్టు 16.2 ఓవర్లలో ఛేదించింది. దీని ద్వారా నెదర్లాండ్స్ జట్టు టీ20 ప్రపంచ కప్ టోర్నీకి నేరుగా అర్హత సాధించింది. నెదర్లాండ్స్ జట్టుపై ఇటలీ ఓడినప్పటికీ.. గ్రూప్‌లో 4 మ్యాచ్ లు ఆడిన ఇటలీ 2 విజయాలు, ఒక పరాజయం, ఒక ఫలితం తేలని మ్యాచ్‌తో 5 పాయింట్లు ఖాతాలో వేసుకుని పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలవడం ద్వారా ముందంజ వేసింది.పాయింట్ల పట్టికలో స్కాట్లాండ్ జట్టుతో పోలిస్తే అధిక రన్ రేట్ సాధించిన ఇటలీ జట్టు ప్రస్తుతం టీ20 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత సాధించింది. ఇదిలా ఉండగా.. గత 4 టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్లలో స్థానం సంపాదించిన స్కాట్లాండ్ జట్టు ప్రస్తుతం టీ20 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత సాధించకుండానే నిష్క్రమించింది. మొత్తం 20 జట్లు 2026 టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఆడనున్నాయి. ప్రస్తుతం వరకు 15 జట్లు అర్హత సాధించాయి. ఇంకా ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్ టోర్నమెంట్ నుంచి 3 జట్లు, ఆఫ్రికా క్వాలిఫయర్ ద్వారా రెండు జట్లు ప్రపంచ కప్ టోర్నమెంట్‌కు అర్హత సాధించనున్నాయి.ఈ నేపథ్యంలో మాజీ ఆస్ట్రేలియా టెస్ట్ క్రికెట్ ఆటగాడు జో బర్న్స్ ప్రస్తుతం ఇటలీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. గత టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ సమయంలో పాకిస్థాన్ అమెరికా జట్టుతో ఓడిపోయిన నేపథ్యంలో.. ప్రస్తుతం ఇటలీ జట్టు ప్రపంచ కప్ టీ20 టోర్నమెంట్‌లో ఆడనున్నందున పాకిస్తాన్ జట్టు జాగ్రత్తగా ఉండాలని భారత అభిమానులు సరదాగా కామెంట్లు చేస్తున్నారు.

# డ్యూక్స్ బాల్ వివాదం.. టీమిండియా తీరుపై జో రూట్ ప్రశ్నాస్త్రాలు!

: భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్ చాలా చర్చనీయాంశంగా మారింది. రెండో రోజు బంతి మార్పుపై పెద్ద వివాదం చెలరేగింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 80 ఓవర్ల తర్వాత రూల్స్ ప్రకారం భారత్ కొత్త బంతిని అందుకుంది. అయితే 10 ఓవర్లు పూర్తయ్యేసరికే బంతి ఆకారం దెబ్బతిన్నది. భారత ఆటగాళ్ల ఫిర్యాదులో బంతిని పరిశీలించిన అంపైర్ మరో బాల్‌ను తెప్పించాడు. 10 ఓవర్లు మాత్రమే ఆడిన బాల్ తీసుకొచ్చాడు. అయితే ఈ బంతి పాతదానికి కంటే మరి ఘోరంగా ఉండటంతో భారత ఆటగాళ్లు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదే విషయాన్ని అంపైర్‌కు చెప్పే ప్రయత్నం చేయగా.. అతను వినిపించుకోలేదు. దాంతో మరింత అసహనానికి గురైన గిల్.. అంపైర్‌తో గొడవపడ్డాడు. ఇప్పుడు జో రూట్ దీనిపై స్పందించాడు.ప్రెస్ కాన్ఫరెన్స్‌లో జో రూట్ బంతి మార్పుపై మాట్లాడాడు. టీమిండియా తీరుపై రూట్ ప్రశ్నలు లేవనెత్తాడు. డ్యూక్స్ బంతి మార్పుపై ఇంత చర్చ అవసరం లేదని జో రూట్ అభిప్రాయపడ్డాడు. జో రూట్ మాట్లాడుతూ.. "ఒక వేళ బంతి ఆకారం దెబ్బతింటే దానిని మార్చుకోవాలి. కానీ దీనిపై ఎటువంటి రాద్ధాంతం చేయకూడదు. ఇక్కడ ప్రపంచం అంతమైపోయిందని నేను అనుకోవడం లేదు. ఇది ఆటలో ఒక కొత్త మలుపు తీసుకువస్తుందని నేను భావిస్తున్నాను. మార్పులకు అనుగుణంగా మారే సామర్థ్యం మీకు ఉండాలి. దాని వల్ల స్వింగ్ ఆగిపోయినా లేదా మరింత పెరిగినా సరే రాణించే కెపాసిటీ ఉండాలి." అంటూ జో రూట్ అభిప్రాయపడ్డాడు.లార్డ్స్‌లో జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జో రూట్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. జో రూట్ 199 బంతుల్లో 104 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ క్రమంలో 10 ఫోర్లు కొట్టగలిగాడు. లార్డ్స్‌లో జో రూట్ రికార్డు అద్భుతంగా ఉంది. జో రూట్ మరోసారి అదే తరహా ప్రదర్శన చేశాడు. జో రూట్ అద్భుతమైన బ్యాటింగ్ దెబ్బకు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 112.3 ఓవర్లలో 387 పరుగులు చేసింది.భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఇప్పటివరకు అద్భుతమైన ప్రదర్శన చేసింది. రెండో రోజు చివరి నాటికి టీమిండియా ఆటగాళ్లు 43 ఓవర్లు ఆడి 3 వికెట్లు కోల్పోయి 145 పరుగులు చేశారు. కేఎల్ రాహుల్ ప్రస్తుతం 53 పరుగులతో నాటౌట్‌గా ఉండగా.. కరుణ్ నాయర్ 40 పరుగులు చేసి ఔటయ్యాడు. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ బ్యాట్ నుంచి పరుగులు రాలేదు. ప్రస్తుతం కేఎల్ రాహుల్‌తో పాటు రిషబ్ పంత్ 19 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నాడు. భారత జట్టుకు మూడో రోజు చాలా కీలకం.

# మహేష్‌ను మించి నయన్ బ్రాండ్ వ్యాల్యూ..!



సినిమా స్టార్స్ తమ స్టార్డంను అనుసారంగా పారితోషికంను వసూళ్లు చేస్తూ ఉంటారు. ఒకప్పుడు హీరోలు, హీరోయిన్స్ కేవలం సినిమాలు మాత్రమే చేసేవారు, కానీ ఇప్పుడు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించడం ద్వారా పెద్ద ఎత్తున సంపాధించుకుంటున్నారు. హీరోలు చాలా మంది తమ స్టార్ వ్యాల్యూను బట్టి భారీ పారితోషికంను డిమాండ్ చేస్తూ యాడ్స్‌లో నటిస్తున్నారు. యాడ్స్‌లో నటిస్తే కొన్ని లీగల్ సమస్యలు వస్తున్నాయని హీరోలు వెనుకాడుతున్నారు. కానీ కొందరు మాత్రం కాస్త జాగ్రత్తగా ఎంపిక చేసుకుని వరుసగా యాడ్స్ చేస్తున్నారు. టాలీవుడ్ హీరోల్లో అత్యధికంగా కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించే హీరో మహేష్ బాబు అనే విషయం తెల్సిందే.ఆయన ఒక్కో యాడ్‌కి భారీ మొత్తంలో వసూళ్లు చేస్తూ ఉంటాడు. కంపెనీలను బట్టి, ఆ కంపెనీ తయారు చేస్తున్న ప్రాడెక్ట్‌లను బట్టి మహేష్ బాబు పారితోషికం వసూళ్లు చేస్తూ ఉంటాడని సమాచారం. ఇక సౌత్ హీరోయిన్స్‌లో చాలా మంది బ్రాండ్ అంబాసిడిర్‌గా వ్యవహరిస్తూ ఉంటారు. లేడీ సూపర్ స్టార్ నయనతార చాలా అరుదుగా మాత్రమే యాడ్స్‌లో కనిపిస్తూ ఉంటుంది. ఈమె ఎక్కువగా టాటా స్కై డీటీహెచ్ కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ ఉంటుంది. అందులోనూ చాలా సింపుల్ అండ్ స్వీట్ లుక్‌లో కనిపిస్తూ ఉంటుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ యాడ్స్ చేయడం కంటే ఒకటి రెండు చేసి ఎక్కువ పారితోషికం అందుకోవాలని ఈమె భావిస్తుందని అంటారు.టాటా స్కై తో కొత్తగా మరోసారి నయనతార ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం అందుతోంది. అందుకు గాను నయనతారకు సదరు కంపెనీ ఏకంగా రూ.10 కోట్ల పారితోషికం అందిస్తున్నారు. ఆ కంపెనీ కోసం నిమిషం నిడివి గల ఒక యాడ్‌లో నయనతార నటించింది. అంతే కాకుండా కొన్ని ఫోటోలను సైతం ఆ కంపెనీ కోసం ఇచ్చింది. ఇక తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లో నయనతార ఏడాదిలో రెండు లేదా మూడు సార్లు ఆ కంపెనీ గురించి పోస్ట్ చేస్తుంది. అందుకు గాను ఏకంగా రూ.10 కోట్ల పారితోషికం అందుకుంటుంది. మహేష్ బాబు పలు కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నప్పుడు తీసుకున్న పారితోషికం కంటే నయనతార తీసుకున్న ఈ పారితోషికం ఎక్కువగా ఉందని మార్కెట్ వర్గాల వారు అంటున్నారు. మహేష్ బాబు కొన్ని కంపెనీలకు రూ.10 కోట్లకు మించి తీసుకున్నాడని అంటారు.నయనతార సినిమాల పబ్లిసిటీకి దూరంగా ఉంటుంది కానీ ఇలా భారీ పారితోషికం తీసుకుని మాత్రం కంపెనీ ఉత్పత్తులను ప్రమోట్ చేస్తుందా అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం నయనతార తెలుగులో చిరంజీవికి జోడీగా అనిల్ రావిపూడి సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. పెళ్లి చేసుకుని ఇద్దరు పిల్లలకు తల్లిగా బిజీగా ఉన్నప్పటికీ సినిమాల్లో వరుస ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. చిరంజీవితో సినిమాలో నటించేందుకు గాను నయనతార రికార్డ్ స్థాయి పారితోషికం తీసుకున్నట్లు సమాచారం అందుతోంది. ప్రమోషన్స్‌కు దూరంగా ఉండే నయనతార ఈ సినిమా ప్రమోషన్‌కి హాజరు అయ్యేందుకు ఓకే చెప్పిందట, అందుకు గాను భారీ పారితోషికం డిమాండ్ చేసిందట. ఆమె అడిగిన పారితోషికం ఇచ్చి మరీ చిరంజీవి సినిమాలో నటింపజేస్తున్నారు.

# తమ్ముడితో సప్తమి తప్పు చేసిందా...!



కన్నడ సినిమా పరిశ్రమ నుంచి ఇప్పటి వరకు ఎంతో మంది ముద్దుగుమ్మలు తెలుగు సినిమాల్లో అడుగు పెట్టారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న హీరోయిన్ రష్మిక మందన్న కన్నడ బ్యూటీ అనే విషయం తెల్సిందే. రష్మిక మందన్న మాత్రమే కాకుండా టాలీవుడ్‌లో ఇంకా ఎంతో మంది బెంగళూరు ముద్దుగుమ్మలు ఉన్నారు. తాజాగా కర్ణాటక నుంచి సప్తమి గౌడ కూడా టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. కాంతర సినిమాతో ఈ అమ్మడికి తెలుగులో ఇప్పటికే గుర్తింపు లభించింది. కాంతార సినిమాతో వచ్చిన పాపులారిటీ కారణంగా తెలుగులో పలు సినిమాల్లో నటించే అవకాశాలు దక్కాయి. కానీ ఈమె మాత్రం ఆచితూచి సినిమాలు చేస్తూ వచ్చింది.కాంతార సినిమాలో కనిపించిన పాత్ర తరహాలోనే ఆఫర్లు వచ్చాయట. ఎక్కువ శాతం పల్లెటూరు నేపథ్యంలో అమ్మాయిగా, ముక్కు పుడక పెట్టుకుని, లంగా ఓణి ధరించే పాత్రలు రావడంతో వాటిని తిరస్కరించినట్లు చెప్పుకొచ్చింది. కాంతార సినిమా తర్వాత తనకు వచ్చిన ఆఫర్లన్నింటిని చేసి ఉంటే ఇప్పటికే తన సినిమాల సంఖ్య భారీగా పెరిగి ఉండేదని చెప్పుకొచ్చింది. ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్నట్లు చెప్పుకొచ్చిన సప్తమి గౌడ ఇటీవలే నితిన్‌తో కలిసి నటించిన తమ్ముడు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎలాంటి సినిమాల్లో నటించొద్దని అనుకుందో, ఎలాంటి పాత్రలు చేయకూడదని అనుకుందో అదే తరహా పాత్రలో తమ్ముడు సినిమాలో ఈ అమ్మడు కనిపించింది.మోడ్రన్ లుక్‌లో కనిపించాలని ఆశ పడుతున్న సప్తమి గౌడకు ఎక్కువ శాతం పల్లె నేపథ్యం ఉన్న పాత్రలు వస్తున్నాయి. తాను కోరుకుంటున్న పాత్ర కాకుండా మరో పాత్రను ఆఫర్ చేసినా కూడా ఎలా తమ్ముడు సినిమాకు సప్తమి గౌడ ఓకే చెప్పింది అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న పాత్రలను చేయాలని ఆశ పడుతున్న సప్తమి గౌడ ఎలా ఈ పాత్రకు కమిట్ అయిందని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. కాంతార సినిమా విడుదలైన వెంటనే ఈ సినిమాకు ఒప్పుకుందా అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. తమ్ముడు సినిమా దాదాపుగా రెండేళ్ల పాటు మేకింగ్ జరుపుకుంది. కొన్ని కారణాల వల్ల సినిమా నిరాశ పరిచింది.తమ్ముడు సినిమా తెలుగులో మంచి విజయాన్ని సొంతం చేసుకుని ఉంటే తప్పకుండా సప్తమి గౌడకు మంచి ఆఫర్లు దక్కేవి. ఒకవేళ తమ్ముడు సినిమాను చేయకున్నా టాలీవుడ్‌లో కాస్త ఆలస్యంగా అయినా మంచి ఆఫర్ లభించి ఉండేదేమో అంటూ కొందరు విశ్లేషిస్తున్నారు. మొత్తానికి సప్తమి తన కెరీర్‌లో పెద్ద తప్పిదంగా తమ్ముడు నిలుస్తుందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఇకపై అయినా జాగ్రత్త పడకుంటే టాలీవుడ్‌లోనే కాకుండా అన్ని భాషల్లోనూ ఆఫర్ల కోసం వెతుక్కోవాల్సి వస్తుందని కొందరు హెచ్చరిస్తున్నారు. తమ్ముడు చేస్తున్న సమయంలోనే ఈ అమ్మడికి తెలుగు నుంచి మరో ఆఫర్ వచ్చింది. ఆ సినిమా గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

# చందమామకు 'మండోదరి' మిస్ అయిందా..?

ఇండియన్ సినీ ప్రేక్షకులు అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో 'రామాయణ' ఒకటి. బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్ నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ ఎపిక్‌లో రాముడి పాత్రను బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ పోషిస్తున్న విషయం తెల్సిందే. సీత పాత్రకు గాను సాయి పల్లవిని నటింపజేస్తున్నారు. ఇక సినిమాలో అత్యంత కీలకమైన రావణుడి పాత్రను కన్నడ స్టార్ యశ్‌తో చేయిస్తున్నారు. ఇటీవల విడుదలైన టైటిల్ గ్లిమ్స్‌కు మంచి స్పందన దక్కింది. అన్ని భాషల్లోనూ ఒకే టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో టాలీవుడ్ స్టార్ హీరోయిన్, చందమామ ఫేం కాజల్ అగర్వాల్ నటిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెల్సిందే.బాలీవుడ్ వర్గాల నుంచి



గతంలో వచ్చిన వార్తల అనుసారం ఈ సినిమాలో యశ్ కి జోడీగా అంటే రావణుడి భార్య పాత్ర అయిన మండోదరిగా కాజల్ అగర్వాల్ కనిపించబోతుందనే వార్తలు వచ్చాయి. కానీ ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటన రాలేదు. ఈ సమయంలో కొందరు సీతగా సాయి పల్లవి ఉండి, మండోదరి పాత్రకు కాజల్ అగర్వల్ ఏంటి అంటూ చాలా మంది విమర్శలు చేశారు. సీత పాత్రకు సాయి పల్లవిని అయినా తొలగించాలి లేదంటే మండోదరిగా కాజల్ అగర్వాల్‌ను నటింపజేయవద్దు అంటూ కొందరు సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. కాజల్ అగర్వాల్ అందం ముందు సాయి పల్లవి అందం తేలిపోతుంది. కనుక వీరిద్దరు ఒకే సినిమాలో ఆయా పాత్రలకు సెట్ కారు అనేది చాలా మంది అభిప్రాయం.సోషల్ మీడియాలో వస్తున్న ట్రోల్స్ నేపథ్యంలో మండోదరి పాత్రకు గాను కాజల్‌ను తొలగించి మృణాల్ ఠాకూర్‌ను ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు మండోదరి పాత్ర విషయంలో మేకర్స్ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. రాముడు, సీత, రావణుడి పాత్ర విషయంలో మాత్రమే మేకర్స్ నుంచి స్పష్టత వచ్చింది. ఇతర పాత్రల గురించి అన్ని కూడా పుకార్లే కావడం విశేషం. కాజల్ అగర్వాల్ ను గతంలో ఎంపిక చేశారనే వార్తలు వచ్చాయి. ఇప్పుడు మృణాల్ ఠాకూర్ అంటున్నారు. కాజల్ అగర్వాల్ గతంలో మేకప్ టెస్ట్‌కు హాజరు అయిందని ఇన్‌సైడ్ టాక్ వచ్చింది. కనుక మృణాల్ ను మండోదరి పాత్రకు ఎంపిక చేశారు అంటూ వస్తున్న వార్తలు నిజం కాకపోవచ్చు.కాజల్ అగర్వాల్ కి ఉన్న క్రేజ్‌ను సద్వినియోగం చేసుకునేందుకు గాను మేకర్స్ ఈ సినిమాలో మండోదరి పాత్రకు తీసుకుని ఉంటారు. మండోదరి సినిమాలో కొన్ని నిమిషాలే కనిపించినా కూడా ఖచ్చితంగా ప్రభావం ఉంటుంది. అందుకే మేకర్స్ కాజల్ అగర్వాల్‌ను తొలగించే అవకాశం లేదని కొందరు అంటున్నారు. చందమామ కు మండోదరి పాత్ర చేజారింది అంటూ వస్తున్న వార్తలు నిజం కావద్దని చాలా మంది కోరుకుంటున్నారు. మండోదరి పాత్రలో కాజల్ అగర్వాల్ కనిపించాలని కోరుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. రామాయణ సినిమాలో యశ్‌కి జోడీగా కాజల్ నటిస్తే ఖచ్చితంగా అంచనాలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM